# గొల్లపూడి కాలమ్ 2008

– గొల్లపూడి మారుతీరావు



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
www.koumudi.net
ప్రచురణ సంఖ్య: 91




# Index


(Sept 15, 2008) S.Gopala Reddy My Friend అరుదైన స్నేహితుడు గోపాలరెడ్డి ........ 2

(Sept 22, 2008) Chiranjeevi Into Politics ఒక గొంతు ........ 2

(Sept 29, 2008) Religious, Political Feasts కుచ్చు టోపీ ........ 2

(Oct 06,2008) Religion In Politics హింస–ప్రతిహింస ........ 2

(Oct 13,2008) I Am scared నాకు భయమేస్తోంది ........ 2

(Oct 20,2008) About Sachin Tendulkar స్థితప్రజ్ఞుడు ........ 2

(Oct 27, 2008) Story Of Two Ladies ఇద్దరు 'మంధర' ల కథ ........ 2

(Nov 03, 2008) About Chandrayaan నేల మీది చందమామ ........ 2

(Nov 10, 2008)About Viswanathan Anand సూర్యగ్రహణం ........ 2

(Nov 17,2008) Government Popular Schemes అభినవ నవాబులు ........ 2

(Nov 24, 2008) Riots On College Campus సంస్కృతీవికాసం ........ 2

(Dec 1, 2008) Terrorists' Striking ప్రహసనంలో మరో ఘట్టం ........ 2

(Dec 8, 2008) Voice Of The People ప్రజావ్యతిరేకత ఒక సునామీ ........ 2

(Dec 15,2008) Hide And Seek Game – latest style అమ్మపెట్టే' ఆ' రెండూ..! ........ 2

(Dec 22, 2008) Shoe..Bush..! షూ..బుష్షూ.. ! ........ 2

(Dec 29, 2008) Action..Reaction..! తుంటిమీదకొడితే ........ 2








# అరుదైన స్నేహితుడు గోపాలరెడ్డి



నా నలభై రెండో ఏట నటుడినయ్యాను. అవాలని కాని, అవుతానని కాని, అయాక నిలదొక్కుకోవాలని కాని, అవుతానా లేదా అన్న ఆశ కాని - ఏమీ లేని దశ. కాగా వయసు రీత్యానూ, జీవితంలోనూ సుఖంగా నిలదొక్కుకుని ఉన్నానప్పటికి. నిర్దుష్టమయిన ఆలోచనలు పునాదులు వేసుకున్న వయసది.

మొదటి సినిమాతోనే (ఇంట్లో రామయ్య - వీధిలో కృష్ణయ్య) ఊహించనంత పేరొచ్చింది. నన్ను ఉక్కిరి బిక్కిరి చేసింది. ఈ రకమయిన పాపులారిటీ నేను ఎదురు చూడనిదీ, తట్టుకోలేనిదీ. కాగా అలవాటు పడిన జీవితాన్ని విసుగెత్తించేలాగ ఛిన్నాభిన్నం చేసిన గజిబిజి దశ అది. ఒక 15 ఏళ్ళ క్రిందట - బహుశా నేను ఎగిరి గెంతేసేవాడినేమో! ఈ వయస్సులో ఈ పరపతి నన్నేం ఉద్ధరిస్తుంది? ఎందుకొచ్చిన గొడవ? ఈ ప్రశ్నలకి అద్భుతమయిన సమాధానం ముందు ముందు జీవితం చెప్పింది.

ఇదిగో ఈ దశలో ఓ మధ్యాహ్నం ఓ చిన్న బ్యాగు చంకలో పెట్టుకుని ఒకాయన, నన్ను చూచాయగా తెలిసిన మరో పెద్ద మనిషిని వెంటబెట్టుకుని మా ఇంటికి వచ్చాడు. ఇంటి ముందున్న గార్డెన్‌లో కోడి రామకృష్ణ కూర్చుని ఉన్నాడు. ఈ కొత్త వ్యక్తి - ఎస్.గోపాలరెడ్డి. చాలా వినయంగా, భయం భయంగా (లేక గౌరవమా?) కనిపించాడు. రెండో ఆయన ఎడిటర్ సత్యం. ఆయన నాకు అంతంత మాత్రమే తెలుసు. నన్ను 'కుటుంబం ఒరు కదంబం'లో విసూ పాత్ర చేయాలని కోరారు. మరునాడు ఆ సినిమా చాడాలని అన్నారు. నేనా సినిమా పేరు వినలేదు, విసూ పేరూ వినలేదు. అందుకని ఎగిరిగెంతెయ్యాలని, ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయిపోవాలని అనిపించలేదు. తీరా వాళ్ళు వెళ్ళాక ఈ రెండు పేర్లూ విని కోడి ఆ పని చేశాడు. "గురువుగారూ! ఆ వేషం మీరే వెయ్యాలి. ఇది గొప్ప అవకాశం" అని ఆవేశపడ్డాడు. అతని ఆవేశం చూసి నాకాశ్చర్యం కలిగింది.

కానీ కారణం మరునాడు సినిమా చూసినప్పుడు అర్థమయింది. నాతో కోడి కూడా సినిమాకి వచ్చాడు. గోపాలరెడ్డే స్వయంగా మమ్మల్ని తీసుకెళ్ళాడు. ఏం సినిమా! ఏం కథ! అంతకు మించి ఏం పాత్ర! ఓ అర్ధరాత్రి కూతురుని నిలదీయబోయిన తండ్రిని ఎదిరించాక - మొట్టమొదటిసారిగా సర్టిఫికెట్లతో గుమ్మందాటేముందు భార్య కాళ్ళకి నమస్కారం చేసే షాట్ చూసిన నాకు కళ్ళ నీళ్ళు తిరుగుతాయి. ఇప్పటికీ - నా నట జీవితంలో అదొక మరుపురాని షాట్. దాని ఘనత నాది కాదు. ఆ మహానుభావుడు విసూగారిది. నేను కేవలం అతని ప్రతిబింబాన్ని.

సెప్టెంబర్ 15, 2008



తీరా సినిమా చూశాక అయిదారు రోజులు కాల్‌షీట్లు కావాలన్నారు గోపాలరెడ్డి. అది నాకు మూడో సినిమా. ఆయన్ని కూర్చోపెట్టి ఇలాంటి పాత్ర ముక్కలు ముక్కలుగా రెండు మూడు విడతలలో చెయ్యకూడదని – ఓ వేళ ఆగితే ఒకేసారి డేట్లు ఇస్తానన్నాను. అది ఆయనకి మొదటి సినిమా. అయినా గోపాలరెడ్డి అంగీకరించాడు! అలాగే సినిమా చేశాను.

రిలీజుకి నేనూ, గణేశ్ పాత్రో విజయవాడ అలంకార్ థియేటర్‌లో ఉన్నాం. ఆ ఉదయం ఎన్టీఆర్ తన మంత్రివర్గంతో మొదటిసారిగా ఫతే మైదానంలో పదవీ స్వీకారం చేస్తున్నారు. థియేటర్‌లో పది మంది ఉన్నారు. సాయంకాలం గుంటూరు, తెనాలి కాస్త మెరుగు.

ఇప్పుడు 'మనిషిలో చరిత్ర' ఒక చరిత్ర. భార్గవ్ ఆర్ట్స్‌కి ప్రారంభమది. మూడువారాల పండగ ఉడ్‌లాండ్స్‌లో జరిగింది. అప్పుడు మొదటిసారిగా విసూగారిని కలిశాను.

తరువాత ఓ మధ్యాహ్నం కోడి రామకృష్ణని గోపాలరెడ్డికి నేను పరిచయం చేశాను. అది భార్గవ్ ఆర్ట్స్‌కీ, తెలుగు సినిమా ప్రపంచానికీ గొప్ప ముహూర్తం. ఆ బానర్‌లో నా రెండో సినిమా 'ముక్కుపుడక'. తరువాత బాలకృష్ణ ప్రవేశం. 'ముద్దుల కృష్ణయ్య' దగ్గరనుంచి 'మంగమ్మగారి మనుమడు'దాకా, ఏ వంద రోజుల సభలోనూ నేను మాట్లాడకుండా జరగలేదు. మా వాసూ సినిమా ఆరంగేట్రం భార్గవ్ ఆర్ట్స్‌లోనే – 'మంగమ్మగారి మనుమడు' సినిమాలో. మూడువారాల పండుగనాడు కమల హాసన్ ఇచ్చిన మెమెంటోను అందుకునే ఫోటోని అతి భద్రంగా దాచుకున్నాడు వాసూ.

గోపాలరెడ్డిలో ఓ భయంకరమైన కమిట్‌మెంట్ ఉండేది. ప్రతి సీనూ చర్చించి, ప్రతి షాట్‌కీ డైరెక్టరు దగ్గర నిలబడి తనకి కావలసినట్టు తీయించుకునేవాడు. ఏం చిత్రాలవి! ఆ చిత్రాల విజయం బాలకృష్ణని 'తార'ని చేస్తే – సినీరంగంలో గోపాలరెడ్డే 'తార' అయాడు.

విజయాలు క్రమంగా ఆయన రక్తపోటుని పెంచాయి. త్వరగా నెర్వస్ అయేవాడు. **తనని తాను జయించుకుంటూ పోయే పరుగులో త్వరగా అలిసిపోయేవాడు. అలసట ఆవేశమయి, ఆవేశం కోపమయి క్రమంగా ఆరోగ్యాన్ని దెబ్బతీసింది.**

ఇలాంటి ప్రయాణంలో అపజయాలు తప్పవు. నాటికీ అలవాటు పడలేకపోయాడనుకుంటాను.

ఒకటి రెండు సినిమాలలో నేను లేను. అయినా నా మీద గౌరవం కానీ, భక్తికాని తగ్గించుకోలేదు. ఒకసారి నాకు ఫోన్ చేశాడు: "గురువుగారూ! మీరు లేని సినిమాలు తీసి ఫెయిలయాను. సెంటిమెంటుగా ఇందులో మీరు వేషం వెయ్యాలి" అని. దాని పేరు 'మా బాలాజీ' మనస్సుదాకా పోలేదు – నాకూ, ప్రేక్షకులకీ.

**జీవితంలో అపజయాల్నీ, విమర్శనీ – ఆ దశలో ఒంటరితనాన్నీ తట్టుకోవడం ఓ అదృష్టం.** దానికి చాలా ప్రయత్నమూ, అనుభవమూ కావాలి. నేను విశాఖలో ఉన్నప్పుడు – ఏదో సినిమాకి గంగవరం ప్రాంతంలో పెద్ద అడివిని సెట్ వేసిన విషయం ఫోన్ చేసి చెప్పాడు. "మీరు చూసి రండి. మనిషిని పంపిస్తాను" అన్నాడు. మకాం హైదరాబాదు మారింది. మరేవో సినిమాలు తీశాడు. కలిసిరాలేదు.

భార్గవ్ ఆర్ట్స్ స్వర్ణయుగం దాటింది. గోపాలరెడ్డి మనస్సులోనే హర్ట్ అయాడు. నాలుగేళ్ళ క్రితం శ్రీమతి కన్నుమూసింది. జీవితం అవ్యవస్థలో పడింది. మనశ్శాంతికోసం, మంచిరోజుల కోసం క్షేత్రాలు తిరిగాడు. పూజలు చేయించాడు. ఆ మధ్య నా ఆత్మ కథకి భార్గవ ఆర్ట్స్ ఫోటోలు కావలసి ఫోన్ చేశాను. నాలుగయిదుసార్లు చేశాక – ఫోన్‌లో గోపాలరెడ్డి మాట్లాడాడు. అందరూ తనమీద కత్తికట్టినట్టూ, ప్రతి వ్యక్తీ తనని హింసించాలని చూస్తున్నట్టు మాట్లాడాడు. ఇది స్పష్టంగా persecution complex. తగిలిన దెబ్బలూ, కలిసిరాని కాలం సమిష్టిగా ఆయన మీద విధించిన శిక్ష. షాక్ అయాను. అంతకు మించి బాధపడ్డాను. కానీ నా మీద గోపాలరెడ్డి గౌరవం చెక్కు చెదరలేదు. మరో వారంరోజులకి అద్భుతమయిన సీడీ, పూర్తి వివరాలతో కొన్ని ఫోటోలు అందాయి.

సెప్టెంబర్ ౧౫, ౨౦౦౮

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్


వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

గోపాలరెడ్డి ఓ దశలో గొప్ప స్వర్గాన్ని చూసిన, ప్రేక్షకులకీ స్వర్గాన్ని చూపిన అరుదయిన నిర్మాత. మంచి మిత్రుడు. షూటింగులకి నన్ను రమ్మనీ, కోరీ ఇంటికి వచ్చి స్వయంగా తీసుకెళ్ళేవారు. 'మా పల్లెలో గోపాలుడి'కి తన ప్రయోగాలు ఇంకా చిరస్మరణీయాలు. ఆవేశం వస్తే పసివాడయిపోతాడు. అలుగుతాడు. మనస్సులో ఏదీ దాచుకోవడం తెలీని వ్యాపారి. అది వ్యాపారానికి లాయకీ కాదు.

**విజయం అనే భయంకరమయిన సుడిగుండంలో సురక్షితంగా, క్షేమంగా తనని తాను కాపాడుకోలేని దురదృష్టకరమైన 'అదృష్టవంతుడు' గోపాలరెడ్డి.**

ఆయన ఒక విచిత్రమయిన ఇంట్రావర్ట్. ఎంత పాపులారిటీ ఉన్నా - తనకో చిన్న ప్రపంచాన్ని మిగుల్చుకుని అందులోకి పారిపోయే మధ్యతరగతి మనిషి. భార్గవ్ ఆర్ట్స్ చరిత్ర ఒక ఉప్పెన. ఈ వయస్సులో (64) తన జీవితాన్ని ముగించడం - ఎంత అనారోగ్య కారణమయినా ఆయన 'విజయాలకి' (అపజయాలకి కాదు) ముడిపెడతాను నేను.

గోపాలరెడ్డి గౌరవాన్ని, సెంటిమెంటుని, నేలబారు స్నేహాన్ని - అన్నిటికీ మించి - ఎంత వైభవాన్ని సాధించినా మానవత్వపు విలువను కోల్పోని వ్యక్తి. సినీరంగంలో గోపాలరెడ్డి ఓ అరుదయిన మిత్రుడు. సినీరంగం కబళించిన ఓ అరుదయిన జీవితానికీ గోపాలరెడ్డే ఉదాహరణ. నా కెరీర్‌లో భార్గవ్ ఆర్ట్స్ ఓ ముఖ్య సోపానం. గోపాలరెడ్డి ఆ సోపానాన్ని మలిచిన ఓ గొప్ప మేస్త్రి.

*****

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్

శ్రీ కౌముది

వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




సెప్టెంబర్ 22, 2008

# ఒక గొంతు



**చిరంజీవి గురించీ,** ప్రజారాజ్యం గురించీ వ్రాయరేమని ఈ మధ్య నలుగురైదుగురు మిత్రులు అడిగారు.

చిరంజీవి నాకు తెలుసు. అతని చేత డైలాగు చెప్పించాను. ఒకప్పుడు ఆయన పడక గదిలో ఆయన మంచం మీద కూర్చుని సినిమా కథ చెప్పిన సందర్భాలున్నాయి. ఆయన తండ్రి టిక్కెట్టు మీద కలిసి ప్రయాణం చేసి - నా పెట్టె విమానంలో గల్లంతయితే ఆయన లుంగీ కట్టుకుని తిరిగిన సందర్భాలున్నాయి. శతదినోత్సవం విందు నుంచి (బంజారా హోటల్లో) తప్పించుకుని రాత్రి టాంక్‌బండ్ బల్ల మీద కూర్చుని కబుర్లు చెప్పుకున్న రోజులున్నాయి. తండ్రిగా, విలన్‌గా కలిసి నటించిన చిత్రాలున్నాయి. నటుడిగా చిరంజీవి నాకు తొలి మెలుకువలు నేర్పిన జ్ఞాపకాలున్నాయి. అయితే పదవిలోనో, పార్టీలో ప్రాముఖ్యాన్ని సాధించాకో అవసరమయితే తప్ప దూరంగా ఉండటం నాకలవాటు. ఆయన స్థాయిని వాడుకుంటున్నానని ఆయనా, పక్కవాళ్ళూ భావించరాదని ఓ కాంప్లెక్స్.

ఇంత విపులంగా మా సాన్నిహిత్యాన్ని చెప్పడానికి కారణం - కుండబద్దలు కొట్టినట్టు నా మనస్సు విప్పడానికి.

ఎన్టీఆర్ ఎన్నికలలో నిలబడినప్పుడు - తిరుపతిలో ఓ రిక్షా వాడిని అడిగాను - "ఎవరికి వోటు వేస్తావు?" అని.

"ఇంకెవరికండీ? ఎన్టీవోడికండి" అన్నాడు తడుముకోకుండా.

"ఎందుకు?"

చాలా స్పష్టంగా చెప్పాడు. "ఆళ్ళంతా ఇన్నాళ్ళూ చేస్తామని చెప్పారండి. చెయ్యలేదండి. ఈయన చేస్తానంటున్నాడండి. చూస్తామండి."

Incumbency ని క్లుప్తంగా కుదించిన నేలబారు ఓటరు అతను. అప్పట్లో ఎన్టీఆర్‌కి ప్రతి వర్గం - ఒక్క కాంగ్రెస్సే. ఆయన చరిత్రని తిరగరాసిన విషయం ఇప్పుడు చరిత్ర. అయితే ఆయనా అన్నదంతా చెయ్యలేదు. చెయ్యలేకపోయారు. కాకపోతే మొండి మెజారిటీ - మొన్నటివరకూ డి.ఎం.కె.లాగ - ఆయన పక్కన ఉంది. కనుక - ఆయన ఏం చేసినా చెల్లింది. కాని చంద్రబాబునాయుడి విషయంలో చెల్లలేదు. కారణం - ఆయన ఎన్టీఆర్ నీడలో పదవికి వచ్చిన వ్యక్తి. మామగారి బొమ్మలూ, శిలా విగ్రహాలూ, అడపా తడపా ఆయన గురించి పొగడ్తలూ చేసినా - తప్పనిసరిగా తన కృషి మీదే ఆధారపడవలసివచ్చి - ఎనిమిదేళ్ళలో మెజారిటీని నష్టపోయారు.

'చిరంజీవి' అనే "కొత్త"ని ప్రజలు ఆతృతగా ఆదరించటంలో ఈనాడు రెండు బలమైన కారణాలున్నాయి. ఒకటి: అతని పాపులారిటీ. రెండు: అంతకన్న ప్రస్తుత రాజకీయాల మీదా - పార్టీల మీదా, నాయకుల మీదా, వారి స్వార్థాల మీదా - ప్రజల విసుగు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

మొదటిది - చిరంజీవి విషయంలో ఎన్టీఆర్ అంత బలమైంది కాదు. ఎన్టీఆర్ - ఆరోజుల్లో - మనుషుల్లో దేవుడు, శ్రీకృష్ణుడు, దానవీరశూర కర్ణుడు, సుయోధన చక్రవర్తి, శ్రీనాథ సార్వభౌముడు, శ్రీకృష్ణదేవరాయలు. రోజూ కొన్ని వందల మంది తిరుపతి భక్తుల్ని - కొన్ని సంవత్సరాల పాటు పులకాంకితుల్ని చేసిన సందర్భాలు మాకు తెలుసు.

చిరంజీవి పాలరాయి కట్టడాల్లో బతికాడు. కనిపించినప్పుడు ఎగిసిపడే యువతని అలరించాడు. అభిమానులకి చెయ్యిచాచాడు. చిరునవ్వులు రువ్వాడు. ఆయన సినిమాలు - దొంగ, కిరాతకుడూ, దేవాంతకుడు, దొంగమొగుడు, ఖైదీ, పతీ మనిషి - సమాజం మీద తిరగబడే పాత్రలు - అందరినీ అన్ని వేళలా ఆకర్షించవు. అయితే యువతరాన్ని ఉర్రూతలూగిస్తాయి. ఊగించాయి.

ఇప్పుడు - రోజూ ఆయన్ని దర్శనం చేసుకోడానికి వచ్చే అభిమానుల్లో - ఆయన్ని చూడాలని, పలకరించాలని, వీలయితే ఫొటో తీయించుకోవాలనే ఫాన్స్ ఎక్కువ. మా అమ్మ - అప్పటికి అప్పుడు 70 పైన - మద్రాసులో ఒక్క ఎన్టీఆర్‌నే చూడాలని ఆశపడింది. ఆ వర్గం. ఆ అభిమానులు ఎన్టీఆర్‌కి అనాడు కొంగుబంగారం. పుండరీకాక్షయ్యగారబ్బాయి పెళ్ళికి విజయవాడ సమీపంలో ఒక గ్రామానికి వెళ్ళాను. నా ముందే ఎన్టీఆర్ వచ్చారు. నా తిరుగు ప్రయాణమంతా దారిపొడుగునా మహిళలు - 50 ఏళ్ళు దాటిన పౌరాణిక 'మూర్తి'ని దర్శించాలనే ఆర్తంతో బారులు తీర్చారు. అదొక ముమ్మరం.

అవిలాల జాతరలో పాల్గొన్న లక్షల మంది యువకుల చిరంజీవి అనే 'నటుడి'కి భక్తులు. రాజకీయ శక్తులందరూ వేదిక పక్కన నిలబడి వేడుక చూశారు. ఓటు వెయ్యవలసిన - 60 దాటిన ఓటర్లు ఇళ్ళల్లోనే ఉన్నారు. కనీసం 'అవిలాల'కి దూరంగా ఉన్నారు.

ఇక - ప్రతిరోజూ చిరంజీవి పార్టీలో చేరి, వారితో చెయ్యి కలిపే 'రాజకీయ' శక్తులు కానీ, మరెవరయినా కానీ - రెండు రకాలు. ఒకటి: ఆయా పార్టీలలో ముఖాలు చెల్లనివారు. (పెద్ద అనుభవం) అక్కడ తమ సత్తాలు ఉడకనివారు. రెండు: కొత్త పార్టీలో 'సముచిత'మైన స్థానాలు దక్కించుకోవచ్చునే ఆశ గలవారు. ఈ రెండు కారణాలూ - పార్టీకి పటిష్టమైన బలాన్ని ఇవ్వవు. అసలు 'అవకాశం' రాని మనుష్యులలో అంతే అసంతృప్తిని, అంతే బలంగా చూపగలిగే అలవాటు ఉన్నవారు. ఇది ఆయనకీ తెలిసే ఉంటుంది.

ఇక ఆయన 'బలం' వర్గం కొంత బలం. కానీ అది చాలదని - అదొక్కటే చాలదని - ఆయనకీ తెలిసే ఉంటుంది.

కాగా, అలనాడు ఎన్టీఆర్ కాలంలో రాజకీయ వాతావరణానికీ, ఇప్పటికీ బోలెడు తేడా ఉంది. ఆరోజు ఒక్క కాంగ్రెస్సు ప్రతిపక్షం. ఇవాళ 'అసమ్మతు'లూ, అసంతృప్తులూ, స్వలాభాలూ పెట్టుబడులుగా చాలా శక్తులు రేగాయి. 'తెలంగాణా' పెద్ద సమస్య.ఇది నివార్యమయిన catch 22. అక్కడ మళ్ళీ మూడు వర్గాలు. కేసీఆర్, దేవేందర్ గౌడ్, పార్టీలోనే ఉంటూ మింగలేక కక్కలేక - లౌక్యంగా 'ఎటు పడితే అటు మాట్లాడే' గోడ మీద పిల్లులు (కాంగ్రెసులో). ఇదివరకు వెనుకబడిన వారూ, పదాలనుకునేవారూ, పడలేక వీధిన పడేవారూ, మైనారిటీలూ - ఇవన్నీ తలోరకం catch 22లు. ఈ రోజుల్లో ఎవరూ పిల్లప్పులు వెయ్యడం మానుకున్నారు. అందరూ అధికారులకీ, నాయకులకీ వార్నింగులు ఇస్తారు. బెదిరిస్తారు. ఇంద్రాలో పార్టీకో మనలా నెట్‌వర్క్. ఛానెల్స్ ధర్మమా అని వీళ్ళందరి 'బుసలు' మనం రోజూ చూస్తున్నాం. ఛానెల్స్‌కి - ప్రస్తుతం చిరంజీవి పార్టీలాగే - ఇతమిత్థమనే ఎజెండా లేదు. ఛానెల్స్‌ని అమ్ముడమే వారి లక్ష్యం. సెన్సేషన్ వారి మూల సూత్రం. కొత్తగా అనుభవం లేని పాత్రికేయులు ఈ ఛానెల్స్‌లో ఎల్లో జర్నలిజంని విస్కీలాగ, బ్రాందీలాగ వాడుతున్నారు. ప్రేక్షకులు ఆ రుచి మరుగుతున్నారు. ఇది అమెరికన్ పైత్యం. ఇప్పుడిప్పుడే మనకీ తలకెక్కుతోంది. మంచి వంటబట్టడం కష్టం కాని హెచ్చుని పాకడం ఎంత సేపు!

అప్పుడే ఒకటి రెండు వర్గాలు - చిరంజీవి స్పష్టంగా తన ఎజెండా చెప్పమంటూనే విమర్శలకు దిగాయి.

"ప్రజలు కోరిందే నా మార్గం", "మీ శ్రేయస్సే నా లక్ష్యం", "మీ సేవ నా ధ్యేయం" వంటి Platitudes రాజకీయాలలో వెర్రివాడి చేతిలో రాయిలాంటివి. కాగా, బాగా 'అరిగిపోయి', బోరుకొట్టిన పదజాలం. సినీతెరమీద రాణిస్తాయి. రాజకీయ పథల్లో ఓ మేరకి పనికొస్తాయి కాని స్పష్టమయిన, నిర్దుష్టమైన ప్రణాళికాబలం దమ్ముగా లేకపోతే నిలవవు - ఎంతో కాలం కలసిరావు. ఇంతవరకూ

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఒక్కసారి – ఒక్కసారయినా – ఏ విషయంలోనూ చిరంజీవి తన ప్రణాళికని స్పష్టం చెయ్యలేదు. విశ్లేషకులు అయన వాక్యాల మధ్య అర్థాలు వెతకడానికి ప్రయత్నించారు.

పార్టీ పెట్టడంలోనూ, పేరు పెట్టడంలోనూ, జెండా ఎగరేయడంలోనూ, అభిమానుల సభ ఏర్పాటులోనూ 'సస్పెన్స్' వెండితెరని మరిపించింది. కాని ప్రజలకి కావలసింది 'సినిమా సస్పెన్స్' కాదు. తన జీవితంలో కొత్త నాయకత్వం 'ఊతం' ఇవ్వగలదన్న 'విశ్వాసం'.

ఒక్కటి చిరంజీవి వంటి కొత్త నాయకులు మనసులో పెట్టుకోవాలి. రాజకీయ ప్రపంచంలో – అలనాటి అబ్రహాం లింకన్ నుంచీ నిన్నటి అజాత శత్రువు వాజ్‌పేయి దాకా – అందరు నాయకులూ అందరినీ, ఎల్లకాలం సంతోష పెట్టలేరు. ముఖ్యంగా 'అవినీతి'పై పోరు జరపాలనుకునే ఏ నాయకుడూ తప్పని సరిగా చాలామందికి శత్రువవుతాడు. ఒక్క సినిమా నటుడే 'పాపులర్ హీరో' కాగలడు – వారి జీవితాల మీద అతనికి కమిట్‌మెంట్ లేదు కనుక. తెరకీ, జీవితానికీ బోలెడంత వ్యత్యాసం ఉంది. ఆ మాటకి వస్తే ఈ దేశంలో హిందువులందరికీ – దేవుడు విషయంలోనే ఏకాభిప్రాయం లేదు! ఒకరికి కృష్ణుడు, మరొకరికి రాముడూ, వేరొకరికి శివుడు, హనుమంతుడు, బాబా, రాఘవేంద్రస్వామి – ఇలాగ.

రాజకీయాలలో పాపులర్ అన్నీలు నీటిమీద రాత. స్పష్టమయిన ఎజెండా ఏర్పడనంతవరకు చెల్లుతుంది. ఇంకా సాగించాలంటే 'నాటకం' అవుతుంది. క్రమంగా వేడి జారిపోతుంది. ప్రజాభిప్రాయానికి 'సస్పెన్స్', గ్లామరు' తాయిలంలాంటివి. కానీ పెట్టుబడికి ప్రణాళిక కావాలి.

నిజంగా ప్రజాసేవ చెయ్యాలంటే కావలసింది 'అభిమానులు' కాదు. 'నాయకులు'. తిరుపతి సభకాదు. సత్తెనపల్లి నియోజక వర్గం, ఖద్దరు పంచే చాలు. సేవ, త్యాగం లాంటి మాటలు ఒక ఎల్ల దాటితే 'ఆత్మవంచన'లాగ కనిపిస్తాయి. ఆయన సలహాదారులు ఆయనకి ముఖ్యంగా, ముందుగా ఇవ్వాల్సిన సూచన ఇది. ఇవ్వకపోతే లోపం ఆయనది కాదు. ఆయన పక్కన ఉన్న అనుభవం లేమిది.

విమర్శలకి తట్టుకునే సంయమనం మొదట ఆయన తన అభిమానులకీ, కార్యకర్తలకీ నేర్పాలి. 'అభిప్రాయం' చెప్పేవంత మాత్రాన వెంటబడి కార్లనీ, మనుషుల్నీ కొట్టే వీరాభిమానం – రాజకీయాలలో అనాగరిక లోపాన్నీ, విసుగునీ కలిగిస్తాయి. అనుభవలేమిని ఎత్తిచూపుతాయి.

చిరంజీవి ఆనాడు. నేలబారు జీవితాన్ని దగ్గర చూసి పెరిగినవాడు. ఆ పెరుగుదలలో 'విలువ'ని ఎరిగినవాడు. పర్వాలూ, నిస్పృహల మాటు ఎలా ఉన్నా కొన్ని లక్షల మంది చూపు తన మీద ఉన్నదని తెలిసినవాడు. ఇది ఒక వ్యక్తికి జీవితంలో అతి అరుదుగా వచ్చే అవకాశ Incumbency. గుడిబండలేని శక్తిగా, ప్రజల ఆశలను తీర్చే ఉద్యమంగా మారడానికి ఒక అంగ దూరంలోనే ఉన్నాడు చిరంజీవి. చుట్టూ ఆయనని నేలబారు 'రాజకీయ నాయకుడి'ని చేసే శక్తులు ముట్టుముడుతున్నాయి . అయితే కంబళి మీద భోజనం చేస్తూ వెంట్రుకలకి ఇబ్బంది పడనక్కరలేదు. అది 'వెంట్రుక' అని దాచుకోవాల్సిన చోటు చూపిస్తే చాలు.

చిరంజీవి దొత్తిగా ఒంటరేం కాదు. ఆయనకి మిత్రుల, విజ్ఞుల ఆలోచనా బలం ఉంటుందనీ, దక్షతతో ప్రజలు ఏర్పరచుకున్న ఆశలు నెరవేరుస్తారనీ అందరిలాగే నేనూ ఎదురుచూస్తాను. ఆప్తమిత్రుడిగా ఆశిస్తాను. నా శుభాకాంక్షలు అందజేస్తాను.

*****

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి
gmrsivani@y gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




# కుచ్చుటోపీ

సెప్టెంబర్ 29, 2008

ఈ మధ్య నా అజ్ఞానం మరీ పెరిగిపోతోంది. బొత్తిగా 'కంగారు'లో ఉన్నాను.

నాకెప్పుడూ కన్నుల విందుగా, ఆనందాన్ని కలిగించే విషయం ఏటేటా రాజకీయ నాయకులు 'రోజా' సందర్భంలో (రంజాన్ మాసంలో) ముస్లిం సోదరులందరికీ విందు చేయడం. ఈ సంప్రదాయం అలనాటి నెహ్రూగారి కాలం నుంచీ మొన్నటి వాజ్‌పేయిగారు, నేటి సోనియా, మన్మోహన్ సింగ్‌గారి దాకా సాగుతోంది. అలాగే రాష్ట్రంలో రాజశేఖర రెడ్డిగారు, చంద్రబాబుగారు, కేసీఆర్‌గారూ, దేవేందర్ గౌడ్‌గారూ, సబితా ఇంద్రారెడ్డిగారూ (ప్రత్యేకంగా మహిళలకి) విందులు చేస్తున్నారు. నిన్నగాక మొన్న పార్టీ పెట్టిన చిరంజీవిగారి నెత్తిన కూడా నిన్న టోపీ కనిపించింది. మరి 30 సంవత్సరాలుగా సినీరంగంలో ఉంటూ, సమాజ సేవ చేయాలన్న ఉబలాటం ఉన్న సినీ నటునికి ఇంతకు ముందే టోపీ పెట్టుకోవాలని, లేదా పెట్టించుకోవాలని ఎందుకనిపించలేదు? అంటే – రాజకీయ నాయకత్వానికీ 'ఇఫ్తార్' విందుకీ ఏదో దగ్గర సంబంధం ఉన్నదని మనకి అర్థమవుతుంది.

మొన్న స్వర్ణదేవాలయానికి వెళ్ళిన రాహుల్ గాంధీగారు సిక్కు సంప్రదాయం ప్రకారం తలకి గుడ్డ చుట్టుకుని ఆలయ ప్రవేశం చేశారు. ఆయన నాయనమ్మ (ఇందిరాగాంధీ) సిక్కుల పట్ల ఘోర అపచారం చేశారన్న ఆగ్రహం నుంచి – వారి మనుమడిని సాదరంగా తమ ఆలయం లోనికి ఆహ్వానించే సామరస్యం – రెండు తరాల కాలంలో ఏర్పడడం చాలా సంతోషించదగిన విషయం.

నాలాంటివాడికి అసూయ ఎక్కువ. కుటుంబంలో తమ్ముళ్ళ పట్ల ఎక్కువ ఆదర్శాన్ని చూపించే తల్లి ఉంటే పెద్ద కొడుకు అలుగుతాడు. అల్లరి చేస్తాడు. తమ్ముడికి ఇచ్చింది నాకెందుకివ్వరని రెట్టిస్తాడు. ఇలాంటి ఆలోచన నా మనస్సులో రూపం దిద్దుకుంటూంటుంది.

ఇన్ని సంవత్సరాలుగా తమ మతం ప్రమేయం లేకుండా సాలీనా రంజాన్ నెలలో 'ఇఫ్తార్' విందుని 'హిందూ' నాయకులు ఇస్తుండగా మరి 'హిందూ' పండగలకి ఎందుకు ఇవ్వడంలేదు. పోనీ ఒక పండగకయినా 'ముస్లిం' నాయకులు హిందూ పండగ ఎందుకు చేయకూడదు? చేయడంలేదు?

అసలు మతానికీ మనిషి జీవనానికీ 'పండగ' ఒక లంకె. ఏ మతమయినా మనిషి సుఖవంతమైన జీవికనే కోరుతుంది. సంప్రదాయాన్ని నిర్దేశిస్తుంది. వర్షాకాలపు మాసాల్లో – మందకొండి వాతావరణంలో ఆహారాన్ని మితంగా తీసుకోవడం వల్ల – లేదా ఉపవాసం ఉండడం కారణంగా – ఆరోగ్యమూ తద్వారా జీవనమూ మెరుగవుతుందన్న అద్భుతమైన సూత్రానికి మేధావులు 'మతం' ముడివేసి ఉంటారు. మన కార్తీక మాసమే రంజాన్ నెల. కార్తీక మాసం నెలంతా 'నక్తా'లు (ఏకభుక్తం) చేస్తారు ఇప్పటికీ చాలామంది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఇంత అద్భుతమైన కాన్సెప్ట్ అయ్యప్ప. 40 రోజులపాటు చన్నీటి స్నానం, ఏకభుక్తం, దురలవాట్లకు స్త్రీ వ్యామోహానికి లోనుకుండా ఉండడం వల్ల - ఆ దేవుడెవరు? హరిహర పుత్రుడు - శైవ వైష్ణవాల తగాదాల్ని ఒక్క ఆలోచనతో కొట్టిపారేశారు! ఇది - స్వర్గం, పుణ్యం మాట ఎలా ఉన్నా - గొప్ప ఆరోగ్య సూత్రం. 40 రోజుల దీక్ష తరువాత - వైద్య శాస్త్ర రీతిలో ఓ 'మండలం'పాటు ఈ పద్ధతి పాటించగలిగితే - మళ్ళీ శరీరం రీచార్జ్ అవుతుంది. మానసికంగా, శారీరకంగా పునరుజ్జీవనానికి ఒక సమగ్రమయిన ప్రణాళిక ఇది. ఈ ప్రణాళిక 'అయ్యప్ప' ఒక ముడి. ఇదీ మతం విశిష్టత. జాతి విశ్వాసాన్ని వ్యక్తిగతమైన 'నీతి'తో, 'రీతి'తో ముడివెయ్యడం. ఇలా 18 సంవత్సరాలు విధిగా ఉంటే - అతను 'గురుస్వామి' అవుతాడు. నిజంగానే సాలీనా ఒక 'మండలం' పాటు శరీరాన్ని తుప్పు తీసినట్టు నిలుపుతూ - అలా 18 సంవత్సరాలు జరపగలిగితే - ఒక జీవితకాలం ఆ శరీరాన్ని ఏ రుగ్మతా తాకదు. ఎంత గొప్ప కాన్సెప్ట్!

సరే, మతాల పరమార్థాన్ని కాసేపు పక్కన పెడితే - 'ఇఫ్తార్' విందు సమూహాలో మన నాయకులు - పోనీ, మన ఉపరాష్ట్రపతి అన్సారీగారు, రాష్ట్రంలో షబ్బీర్ అలీ వంటి మంత్రులు హిందువులకి 'కార్తీక భోజనాలు' ఎందుకు చెయ్యకూడదు? చిరంజీవిగారు టోపీ పెట్టుకున్నట్టు అన్సారీగారు గంధం, కుంకుమ బొట్టు పెట్టుకుని, ఆత్మీయంగా భోజనాలతో హిందువులకి - క్షీరాన్నం, గారెలు, పులిహోర, రెండు మూడు శాకాహారాలతో విందు ఎందుకు చెయ్యకూడదు? సింధూరాన్ని ధరించి ఒవైసీగారు గణేశ నిమజ్జనంలో ఎందుకు పాల్గొనకూడదు?

అన్సారీగారు, ఒవైసీగారూ హిందువులకి కార్తీక భోజనాలు, వనభోజనాలు ఏర్పాటు చేస్తే - బహుశా మతానికి 'కొమ్ము' కాస్తున్నారని 'సెక్యులర్' నాయకులు ధ్వజం ఎత్తుతారేమో! మరి 60 సంవత్సరాలుగా నెహ్రూగారి నుంచీ, నేటి చిరంజీవిగారిదాకా నాయకులు ఇచ్చే 'ఇఫ్తార్ విందుకి ఈ లోపం అంటుకోదేం? దీనిని మతానికి కొమ్ముకాయడంగా ఎందుకు భావించరు?

మనదైన కుటుంబంలో ఒక భాగస్వామిగా ఓ సోదరుడిగా ఇది నా మథన. ఏటేటా 'హజ్' యాత్రకి వెళ్ళడానికి ముస్లిం సోదరులకి ప్రభుత్వం ఆర్థిక సహాయసదుపాయాలున్నాయి. ఇది గణనీయమయిన ఉపకారం. మరి ప్రతీ దినం లక్షల మంది భక్తులు ఏడుకొండలవాని దర్శనానికి దశాబ్దాలుగా వెళుతున్నారు. వారిలో ఎంతో మంది డబ్బు సమీకరించుకోలేని పేద భక్తులున్నారు. అలాగే శ్రీశైల యాత్రకి. ఎక్కడో భువనేశ్వర్‌లోనో, పాట్నాలోనో ఉండే పేద భక్తులకి ఆర్థిక సహాయం ఎందుకు చెయ్యకూడదు? ఇది మళ్ళీ మతాన్ని ప్రోత్సహించడమని 'సెక్యులర్' నాయకులు బుర్ర సీక్కుంటారేమో.

ఈ దేశంలో మతం - దాన్ని పాచికని చేసి వాడుకునే హాస్యం - దాన్ని ప్రాతిపదికని చేసి, ఆదరించి, వారి టోపీలను ధరించి 'విందు 'ఇచ్చేవారికి కొంగు బంగారం. నాయకుల తలల మీదే ఈ టోపీలు వెలుస్తాయి. ఎందుకంటే నాయకులే వీరికి అవసరం కనుక - ఇంకా చెప్పాలంటే నాయకులకు 'వీరు' అవసరం కనుక.

మరి హిందూ 'అన్న'లకి అసూయ ఎందుకు కలగరాదు? అన్సారీగారు గంధం బొట్టులోనో, ఒవైసీగారు సింధూరం ధరించో గణేశ్ నిమజ్జనానికి వచ్చే రోజూ, ఇచ్చే 'కార్తీక భోజన' విందు మనం ఏల ఆశించరాదు? ఇది 'అసూయ' చెందే ఓ కుటుంబ సభ్యుని విచికిత్స.

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్

శ్రీ
కౌముది

వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!



ఇఫ్తార్ విందులో ప్రసంగిస్తున్న చిరంజీవి




శుక్రవారం మల్లేపల్లిలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న
తల్లి తెలంగాణ అధ్యక్షురాలు విజయశాంతి, తెరాస అధినేత కేసీఆర్

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్

శ్రీ కౌముది

వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!



శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎన్.డి.తివారీ ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయనకు ఖర్జూరం తినిపిస్తున్న ముస్లిం మతపెద్ద. చిత్రంలో ముఖ్యమంత్రి వైఎస్

(Photos: Courtesy: EENADU)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




## హింస - ప్రతి హింస

అక్టోబర్ 6, 2008

**జమ్మూ కాశ్మీరు** గవర్నరుగా, కేంద్రమంత్రిగా పనిచేసిన జగ్‌మోహన్ ఆ మధ్య కాశ్మీరు మీద ఒక పుస్తకం రాశారు. ఆ పుస్తకాన్ని ఓ జర్మన్ పద్యంతో ప్రారంభించారు. హింసని గురించి ప్రస్తావిస్తూ "అది జరిగింది. అది జరుగుతూనే ఉంటుంది. అంది మళ్ళీ జరుగుతుంది" - ఇదీ ఆ వాక్యం.

మతాన్ని భుజాన వేసుకుని ఓట్లకోసం మైనారిటీల్ని దువ్వే 'రాజకీయాల' కాలమిది. వీరికి గతిలేదని తెలిసి, శాసించే దమ్ము లేదని ఎరిగి, తీవ్రవాదులు రహస్యంగా పండగ చేసుకునే అరుదయిన వ్యవస్థ మనది. వందలమంది చనిపోయినప్పుడల్లా - ఆవేశాన్ని ప్రదర్శించి గుప్పుమని చల్లారిపోయే దయనీయమయిన నాయకత్వం మనది.

ముందుగా కొన్ని వివరాలు చూద్దాం. 2000 నుంచి 74 సార్లు 'జిహాద్' మారణహోమాలు జరిగాయి. 1180 మంది చచ్చిపోయారు. ఒక్కరికీ శిక్షపడలేదు. మన దేశంలో 14 సంవత్సరాలలో (1988-2002) వందలాదిమంది ప్రాణాలు కోల్పోగా కేవలం పదమూడు మందికి మాత్రమే న్యాయస్థానాలు శిక్షలు వేశాయి. అహమ్మదాబాదు, జైపూర్, హైదరాబాదు, మొన్న ఢిల్లీలో పేలుళ్ళలో ఎందరో పోయారు. రకరకాల ఆరోపణల్ని వింటున్నాం. ఇంకా ఏదీ రుజువు కాలేదు. పార్లమెంటు మీద దాడి జరిగింది. చాలామంది కన్నుమూశారు. దేశంలో అన్ని న్యాయస్థానాలూ నేరస్తుల్ని శిక్షించమన్నాయి. ఇంతవరకు ప్రధాన నిందితుడు జైల్లోనే ఉన్నాడు.

మొన్న ఢిల్లీ మెహ్రోలీ పేలుళ్ళలో పదేళ్ళ కుర్రాడు చచ్చిపోయాడు. ఓ పదుకొండేళ్ళ అమ్మాయి బతికినా జీవితమంతా కాలిన ముఖంతో బతకాలి. మరో కుర్రాడి గాల్‌బ్లాడర్‌లోంచి పేలుడు రవ్వల్ని తియ్యాలి. ఆ తర్వాత అతని బతుకు మాట. మారణ హోమం తర్వాత కొందరు 'హింసకి మతం లేదని' వర్ణించి చెతులు దులుపుకుంటారు. అదే జరిగింది.

ఈ పేలుళ్ళతో పాత్ర ఉన్నదని ఆలీఘర్ విశ్వవిద్యాలయానికి, సిమికి చెందిన ముగ్గురు విద్యార్థులని పోలీసులు అరెస్టు చేశారు. ఆ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆ కుర్రాళ్ళ తరపున కోర్టుల్లో వాదించడానికి విశ్వవిద్యాలయం ధన సహాయం చేస్తుందన్నారు. సరే. ఈ దేశం మానవ వనరుల శాఖమంత్రిగారు, అర్జున్ సింగ్. ఆయనకి మాట్లాడే శక్తి పోయింది. మాటల్లో శక్తి ఏనాడో పోయింది. ఆలోచనల్లో శక్తి పూర్తిగా పోయిందని ఆయన్ని వింటున్న వారికి అనిపించక మానదు. ఆయన ఈ విశ్వవిద్యాలయం ఉపకులపతి చర్యని సమర్థించారు! ఇది ఈ దేశంలో, బహుశా ఏ దేశంలో నయినా మొదటి సందర్భమేమో! దౌర్జన్యకారులు మారణహోమం చేశారు. వారిని వారికి చదువు చెప్పే వ్యవస్థే సమర్థించింది. దానికి ప్రభుత్వం వత్తాసు పలికింది! ఈ మేధావి అయిన కులపతి - కుర్రాళ్ళకి వత్తాసు పలికే బదులు



(వాళ్ళు నిజంగా నేరస్థులు కాకపోతే ఎలాగూ కోర్టు ఆ నిర్ణయాన్ని చెప్తుతుంది) – చదువుకునే విద్యార్థుల ప్రమేయాన్ని గర్హించి ఉంటే – మిగతావాళ్ళు అప్రమత్తంగా ఉండేవారు. సమాజానికి ఉపకారం జరిగేది. యువతరానికీ ఉపకారం జరిగేది. అయితే సమాజ శ్రేయస్సు ఎవరికి కావాలి? ఏతా వాతా తను చర్యలకు పరోక్షంగా విశ్వవిద్యాలయం, కేంద్ర మంత్రుల మద్దతు లభించడం – ఇలాంటి చర్యలకు చక్కని ఆశీర్వాదం.

మన దేశంలో మానవ హక్కుల మేధావుల చర్యలూ ఇంత ముచ్చటగానే ఉంటాయి. మారణహోమానికీ, జరిగే అనర్థానికీ – మితవాదులూ, అమితవాదులూ, అపరిమితవాదులూ, విపరీతవాదులూ, విస్మృతి వాదులూ, అవిస్మృతివాదులూ – మనదేశంలో బోలెడుమంది – వీరు నిమ్మకు నీరెత్తినట్టుంటారు. అరెస్టయినవారి కోసం మాత్రం ఉద్యమాలు నడుస్తాయి.

రాష్ట్రాల్లో సెక్యులర్ మంత్రులు 'సెక్యులర్' భాష్యాలు చేస్తూనే హిందూ దేశంలో హిందువులు పూజించే దేవుళ్ళ బూటకమని వ్యాఖ్యానిస్తుంటారు. కంచిస్వామిని జైల్లో పెట్టి, పక్క మతాలవారికి విందులు కుదుర్చుతూంటారు. విరూపణకాని నేరానికి పీఠాధిపతిని జైలుకి పంపిన ఘనత ఈ నాయకులది. ఏదీ? ఎన్నో నేరారోపణలున్న ఇంకో మతపెద్దగారిని తాకమనండి చూద్దాం. ముఖ్యమంత్రి కరుణానిధిగారు శ్రీలంక దౌర్జన్యకారుడు, ఎల్‌టీటీఈ మనిషి చచ్చిపోతే అతని మీద శ్రద్ధాంజలి గీతాలు రాశారు. ఈయన రాష్ట్రంలోనే రాజీవ్ గాంధీతోపాటు 18 మందిని హతమార్చిన శివరాసన్ చావుకి సంతాపంగా కోయంబత్తూరులో ఊరేగింపు జరిగింది. నేరస్థుడి దుస్సాహసాన్ని అభినందించే స్థాయికీ, నేరస్థుల్ని సమర్థించేవారిని విస్మరించే స్థాయికీ ఈ నాటి మన వ్యవస్థ అభివృద్ధిని సాధించింది

నిజాన్ని నిర్భయంగా పలికి చెప్పే నరేంద్రమోడీ ఫాసిస్టు. మరి వీరికేం పేర్లు పెట్టాలి? న్యాయమూర్తి నానావతి రిపోర్టు బూటకం. మరి ఏ రాజకీయనాయకుడి ఏ 'సత్య సంధత'ని నమ్మాలి?

మరొక్కసారి – నేను విశ్వహిందూ పరిషత్ సభ్యుడిని కాను. కాని ఈ అరాచకాన్ని, అవకాశవాదాన్ని, ఆత్మవంచనని, ఓట్లకోసం పడే దయనీయమైన అతి హేయమైన, అతి ప్రమాదకరమైన కాణీని, వందలాది అమాయకపు ప్రాణాల చావుల్ని, ఏ మత ప్రమేయం లేకుండా చచ్చిపోయిన బిడ్డల కోసం విలవిలలాడే తల్లుల కన్నీళ్ళని, ప్రతిసారీ కేంద్ర మంత్రుల అతి నిస్సహాయకరమైన 'పంటి' ఆవేశాన్నీ చూసి నిస్పృహతో కృంగిపోతున్న హిందువుని.

ఇద్దరి మాటల్ని ఉటంకించి ఈ కాలమ్ ముగిస్తాను.

జగ్‌మోహన్: రాజకీయాన్ని 'మత్తు'తో తలమునకలయిన వ్యవస్థ అధికారం అనే ప్రలోభానికి దేశాన్ని తాకట్టుపెడుతోంది.

ఇవాళ (29-09-08) దేశంలో చాలా దిన పత్రికలలో ఒక వ్యాపార ప్రకటనలాగ ప్రచురించిన ఒకానొక పత్రిక వ్యాసంలో రెండు వాక్యాలు "మతోన్మాదమయిన హింసాకాండకి అయితే గియితేలు లేవు. అందరూ గర్హించాలిసిన అమానుషత్వం ఉంది. చదువుకున్న వర్గాలనుంచి వచ్చే వీరి ముష్కర, అమానుషమైన చర్యల్ని వెనకేసుకురావడం – దుర్మార్గం."

ఛానల్స్ ధర్మమంటూ అర్థమయిన ఆలోచనకీ మైకు దొరుకుతోంది. హింసావాదులకి వ్యవస్థ దన్ను దొరుకుతోంది. చదువుకున్న మేధావుల ఆత్మవంచన కారణంగా ప్రోత్సాహం లభిస్తోంది. ఈ వ్యవస్థకి హింసని అణగదొక్కే చిత్తశుద్ధి, దమ్మూలేదు.

ఆఖరుగా జగ్‌మోహన్‌గారి జర్నల్ వ్యాసంలోని వాక్యాలే గతి:

ఈ మారణ హోమం "ఇప్పుడు జరిగింది. జరుగుతూనే ఉంటుంది. మళ్ళీ జరుగుతుంది."

****

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి నేరుగా తెలియచేయండి gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్




వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




# నాకు భయమేస్తోంది.

అక్టోబర్ 13 2008

**ముప్పై సంవత్సరాల** క్రితం దేశంలో 604 కళాశాలల విద్యార్థినీ విద్యార్థులను 'సెక్స్' విషయంలో కొన్ని ప్రశ్నలు వేసి ఒక పరిశీలన జరిపారు. ఎక్కువ మంది పెళ్ళికి ముందు సెక్స్ నేరమన్నారు. దాదాపు అందరూ స్త్రీలు 'కన్య'లనే పెళ్ళిచేసుకోవాలనుకున్నారు. పిల్లలెలా పుడతారో చాలా తక్కువమందికి తెలీదన్నారు. చాలామంది ఆడపిల్లలు సెక్స్ విషయంలో తమ తల్లులలాగే చాలా భద్రంగా, గుంభనగా ఉండాలని భావించారు. ఇది ఒక రిపోర్టులో భాగం.

ఈ మధ్య తెల్లవారు ఝామున 3 గంటలకి ఓ వయసున్న అమ్మాయి తలలో బులెట్‌తో కారులో కనిపించింది. "రాత్రివేళ కాస్త జాగ్రత్తగా ఉండాలి" అని ఓ 'మహిళ' ముఖ్యమంత్రి అంటే రాజకీయ ప్రయోజనాలకి కొందరు నాయకులు, స్త్రీల స్వేచ్ఛ పేరిట కొన్ని మహిళా సంస్థలు ఆమె మీద కత్తులు నూరాయి.

**నాకు భయమేస్తోంది.**

తనకి అన్యాయం జరిగినా న్యాయం కోసం కాక - పరాయి రాష్ట్రాన్ని నిలువునా చీల్చాలని తమిళ పులుల మారణహోమం దశాబ్దాలుగా పొరుగు దేశంలో జరుగుతోంది. సిరిమావో బండారు నాయకే, ప్రేమదాస, రాజీవ్ గాంధీ, నిన్నటికి నిన్న ఓ మేజర్ జనరల్‌తోపాటు 28 మందిని చంపారు ఎల్‌టీటీయీ. వారితో 'శాంతికి' సంవత్సరాల తరబడి చర్చలు జరిపింది శ్రీలంక ప్రభుత్వం. ఎట్టకేలకు తమ విమానాశ్రయాల మీద దాడి చేసి, ఆర్థిక వ్యవస్థనే అస్తవ్యస్తం చేసే వారి మీద చర్యని ప్రారంభించింది. రాజీవ్ గాంధీని చంపిన ఈ ఎల్‌టీటీయీని సమర్థించిన కరుణానిధిగారు ప్రస్తుతం చంపబడిన వ్యక్తి భార్య నాయకత్వంలో ఉన్న పార్టీతో పొత్తులో ఉన్నారు. తమిళుల మీద చర్య తీసుకోరాదని వీరిద్దరూ ప్రధానిని జోక్యం చేసుకోమంటున్నారు.

**నాకు భయమేస్తోంది.**

ఒకనాటి సాక్చియాపూర్ వంటి చిన్న గ్రామాన్ని ఎనిమిది తొమ్మిది దశాబ్దాల క్రితమే పారిశ్రామిక కేంద్రంగా మలిచి - 'జమ్‌షెడ్‌పూర్'కి రూపకల్పన చేసిన సంస్థ తమ రాష్ట్రంలో ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తిన 'నానో' కార్ల ఫ్యాక్టరీని తెరవబోతే -



అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

పదకొండు వందల మంది రైతులు కలిసొచ్చిన నేపథ్యంలో 300 మంది రైతుల తరఫున అడ్డం పడి ఆ పరిశ్రమను శాశ్వతంగా రాష్ట్రంలోంచి వెళ్ళగొట్టిన ఘనత ఉన్న ప్రతిపక్షనాయకుల రోజులివి.

**నాకు భయమేస్తోంది.**

దాదాపు 128 మంది చావులకీ, మరెన్నో కుటుంబాల విధ్వంసానికీ కారణమయిన మారణహోమాన్ని నడిపే 20 ఏళ్ళ చదువుకున్న కుర్రాళ్ళు – గుజరాత్ అనర్థానికి ఢిల్లీలో తమ దేవుడి పేరిట పగ తీర్చుకున్నామంటూ – కేవలం తమ దేవుడి మీద గురితో 'మార్కెట్లో మా అమ్మ ఉన్నా బాంబు పెడతాను. అప్పుడు మా అమ్మ స్వర్గానికి పోతుంది" అని గర్వపడుతున్నారు.

**నాకు భయమేస్తోంది.**

ఈ దేశంలో మత మార్పిడిని వ్యతిరేకించే స్వామీజీని చంపినందుకు విస్మయం నోరెత్తినట్టు మాట్లాడక, ప్రతిహింసకి పూనుకున్నవారి చర్య 'సిగ్గుచేటు' అని అమెరికాలో మైకుల ముందు బాధపడిన ప్రధాని ఈ దేశంలో 'సెక్యులర్' విధానాలకి ఏ విధంగా సద్గతి పలుకుతున్నారో బోధపడడంలేదు. న్యాయవత్వం ద్వంద్వ నైతికని అలుసుగా తీసుకుని గిరిజన వర్గాల పోరుకి 'మతం' పూతని పూసే రాజకీయ శక్తులు పెచ్చురేగిపోతున్నాయి.

**నాకు భయమేస్తోంది.**

డబ్బు పొగరుతో మత్తెక్కి కారుతో మనుషుల్ని చంపిన సంజీవ్‌నందా కథని, ఖందమాల్‌లో మానభంగానికి గురయిన చర్చిలో పనిచేసే 'హిందూ' యువతి పట్ల అత్యాచారాన్ని, పొలాన్ని వదులుకుని 'నానో' రాష్ట్రాన్ని దాటించంటే విస్మయంగా ఆత్మహత్య చేసుకున్న రైతు కథనాన్ని, షారూక్ ఖాన్ సిగరెట్టు తాగడం మీద విరుచుకున్న పరిస్థితిని, హేమమాలిని టిక్కెట్టు లేకుండా చేసిన ప్రయాణాన్ని – ఒకే రకమయిన 'సెన్సేషన్' వ్యాపారానికి వాడే అనుభవం, అవగాహన బొత్తిగా లోపించిన ఛానెళ్ళ పరివారం ఎల్లెడలా దర్శనమిస్తున్నాయి.

**నాకు భయమేస్తోంది.**

వేలాదారు మనిషి మైకు ముందు ప్రభుత్వానికి 'సవాలు' విసురుతున్నాడు. 'మా సంగతి చూడకపోతే మీకు ఓటు వెయ్యం' అని స్పష్టంగా మైనారిటీలు పత్రికల్లో కుండలు బద్దలుకొట్టేస్తున్నాయి. అయినా పరిశ్రమలని వ్యతిరేకించే శక్తులు ప్రతిపక్షాలను పోషిస్తున్నాయి. మైకుల ముందు ఆవేశించే నాయకులు వారు పెట్టిన గడ్డిని తింటున్నారు. అర్ధరాత్రి నైట్ క్లబ్బుల్లో తాగి దౌర్జన్యాలాడడం నేటి వ్యక్తిగతమయిన స్వేచ్ఛ అని కార్పొరేట్ యువత బుకాయించే స్థాయికి 30 సంవత్సరాల తర్వాత మన అభివృద్ధి ప్రయాణం చేసింది.

**నాకు భయమేస్తోంది.**

పరిశ్రమల పేరిటా, అభివృద్ధి పేరిటా పర్యావరణాన్ని కలుషితం చేసే కార్బన్ వ్యాప్తి ధ్రువాలలో శతాబ్దాల తరబడి ఈ భూగోళాన్ని సమతుల్యంగా కాపాడే మంచుని కరిగిస్తోంది. మరో 50 సంవత్సరాల తర్వాత ఈ భూగోళంలో జరిగే అనర్థాలకి మొన్నటి సునామీ, నిన్నటి అకాల వర్షాలు ఉపద్రవాలు కేవలం నమూనాలు. అభివృద్ధి చెందే దేశాలు 'చెందిన' దేశాల వేపు వేలు చూపిస్తున్నాయి. మనిషిని చంద్రమండలానికి పంపగలిగే మేధస్సున్న మనిషికి తను ప్రతిక్షణం భవిష్యత్తుని మారణహోమం చేస్తున్న విషయం తెలీదా? అంతర్జాతీయ 'అవినీతి' వ్యక్తిని సుఖం అనే మత్తులో పడేస్తోంది.

**నాకు భయమేస్తోంది.**

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి

gmrsivani@gmail.com

అక్టోబర్ ౧౩, ౨౦౦౮






# స్థితప్రజ్ఞుడు

**అక్టోబర్ 20 2008**

సచిన్ టెండూల్కర్ ప్రపంచ క్రికెట్ చరిత్రను తిరగరాశాడు. రాబోయే సంవత్సరాలలో ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఏ క్రికెట్ ఆటగాడయినా సచిన్ సాధించిన 12 వేల పరుగుల్ని గుర్తుచేసుకుంటుంటాడు. అతి చిన్న వయస్సులో - తన 16 వ ఏట బరిలోకి దిగిన ఓ కుర్రాడు - 19 సంవత్సరాలపాటు అసిధారా వ్రతాన్ని సాగించి - తన 36 ఏట ఎక్కిన అంతిమ శిఖరం ఇది. ఇటు తర్వాత సచిన్ తనని తాను జయించుకుంటూ పోవాలి. ఇది భారత దేశమే కాదు - క్రికెట్‌ని ప్రేమించే ఏ వ్యక్తయినా గర్వించే క్షణం. అంతకు మించి రెండు దశాబ్దాల పాటు తన ప్రతిభని ఆనందంగా తర్పణమా చేసి క్రికెట్ అభిమానుల్ని అలరించిన ఘనత సచిన్‌ది.

ఇక్కడ నేను ఆగిపోతాను. ఇలాంటి సందర్భాలలో నాకు ఆనందంతో ఎగరాలనిపించదు. స్థిమితంగా అంతర్ముఖుడిని కావాలనిపిస్తుంది.

19 సంవత్సరాలపాటు నిష్ఠతో ప్రతి క్షణం ఆట మీదే కేంద్రీకరిస్తూ - అద్భుతమైన లక్ష్య శుద్ధితో - దేశం విజయాన్నే ఆదర్శంగా పెట్టుకుని విజయం సాధించిన ఓ 'స్థితప్రజ్ఞుడు'లాగ సచిన్ కనిపిస్తాడు నాకు. ఈమాట చాలా తేలికగా, అలవోకగా, బాధ్యతా రహితంగా వాడినట్టు చాలా మందికి అనిపించవచ్చు. సమర్థించడానికే ఈ కాలమ్.

కాస్తపాటి విజయానికే విర్రవీగే శ్రీకాంత్‌లూ, హర్‌భజన్‌లూ, ఆండ్రూ సిమ్మండ్సూ, వినోద్ కాంబ్లీలూ కనిపించే నేపథ్యంలో - ఏ వివాదంలోనూ తలదూర్చక, 19 సంవత్సరాలపాటు ఒకే గమ్యానికి ప్రయాణం చేసే వ్యక్తిని అలా పిలవొచ్చునేమో. అంతకన్న గొప్పకారణాలు మరో రెండున్నాయి. ఈ విజయాన్ని సాధించాక ఒక పాత్రికేయుడు జరిపిన ఇంటర్వ్యూలో సచిన్‌ని చూసి ఆశ్చర్యపోయాను. ఇంటర్వ్యూ చేస్తున్న వ్యక్తి ఆవేశంతో, ఆనందంతో ఊగిపోతున్నాడు. కాని సచిన్ గంభీరంగా సమాధానాలు చెపుతున్నాడు. 36 ఏళ్ళ వయస్సులో ఇతనికి ఈ స్థైర్యం ఎక్కడినుంచి వచ్చింది! మరొక విషయం: ఎన్నిసార్లు సచిన్ ఘనతని ఆ ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి పొగిడినా సచిన్ ఎంతసేపూ తన విజయంలో తన సహచరుల పాత్ర, వారితో కలిసి ఆడిన అదృష్టం, ఈ దేశం కోసం ఆడే అవకాశాన్ని గురించే మాట్లాడాడు! ఇంత కన్న 'స్థితప్రజ్ఞుడి'కి అన్వర్థం మరొకటి లేదు. గొప్పతనం తేలికగా ఎవరినీ వరించదు. సులువుగా తల మీదకి కిరీటం ఎగిరి వచ్చి కూర్చోదు. 36 ఏళ్ళ జీవితంలో తన మిత్రుడు కాంబ్లీలాగ లాగి అల్లరి చేసిన ఘట్టాలుగాని, షేన్ వార్న్‌లాగ అమ్మాయిలతో ప్రేమకలాపాలు జరిపిన సంఘటనలు గాని, శ్రీకాంత్ లాగ అంపైర్ల వార్నింగులు పొందిన సంఘటనలు గాని వినలేదు. ఇది ప్రయత్నించి సాధించే క్రమశిక్షణ కాదు. వ్యక్తి శీలానికీ, మనస్తత్వ పరిణతికీ, మానసిక వికాసానికీ నిదర్శనలు. లక్ష్యశుద్ధిని పదును పెట్టే మసీలు.



సచిన్‌ని పొగడడానికి నేను కొత్త భాషని ఆశ్రయిస్తున్నానని చాలామంది భావించవచ్చు. కాని నరాలు పిగిలిపోయేటట్లు చేసే టెన్షన్, ఆటలో చిన్న ఎదురుదెబ్బ తగిలినా క్రుంగిపోని ఆత్మవిశ్వాసం, ఎప్పటికప్పుడు అపజయాలనుంచి గుండె దిటవుతో బయటపడే స్థైర్యం – ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచే ప్రయత్నంలో ఆటగాళ్ళని చూసినప్పుడు – అది ఒక తపస్సు అనిపిస్తుంది. ముఖ్యంగా టెన్నిస్, ఒలింపిక్స్ (ఈత పోటీలలో ప్రపంచాన్ని ఆశ్చర్యంతో, ఆనందంతో ముంచెత్తిన మైకేల్ ఫెల్ప్స్ నాకు గంధర్వుడిలాగ కనిపిస్తాడు, అలాగే ఫుట్‌బాల్ ఆటలో పీలే, మారడోనా వంటివారిని ఎలా మరిచిపోగలం!) క్రీడల్ని చూసినప్పుడు నాకు శరీరం పులకిస్తుంది.

ఓ అమ్మాయి పుట్టగానే వాళ్ళమ్మ తన బిడ్డ మార్టినా నవ్రతిలోవా అంత టెన్నిస్ క్రీడాకారిణి కావాలని కలలు కంది. అంతే కాదు తన బిడ్డకి ఆ పేరు పెట్టుకుంది. సాధనతో ఆ బిడ్డ పెరిగి ఆ లక్ష్యాన్ని నిజం చేసింది. ఆ అమ్మాయి పేరు మార్టినా హింగిస్.

ఓ అమ్మాయి తన 9వ ఏట – కేవలం టెన్నిస్ ఆటకోసం తన దేశాన్ని, తన తల్లిని వదిలేసి తండ్రితో అమెరికా వచ్చేసింది. రాత్రీ పగలూ ఆ అమ్మాయికి ఒకే కల – టెన్నిస్. తన 17 వ ఏట ప్రపంచం దిగ్భ్రమ చెందేలాగ – అప్పటి ఛాంపియన్ సెరీనా విలియమ్స్‌ని ఓడించి వింబుల్డన్ ఛాంపియన్ అయింది. ఆమె మారియా షారపోవా.

ఇప్పటికీ తలుచుకుంటే ఒళ్ళు గగుర్పొడిచే సంఘటన. 1996 లో నేను కాలమ్ రాశాను. ఆ కాలమ్ పేరు 'ఓ దేవకన్య కథ'. 18 ఏళ్ళ అమ్మాయి కెర్రీ స్ట్రగ్ ఒలింపిక్స్‌లో జిమ్నాస్టిక్స్‌లో పాల్గొంటోంది. ప్రపంచమంతా విస్తుపోయి చూస్తుండగా వాల్ట్ మీదనుంచి ఎగిరి నేలమీదకి దూకింది. సరిగ్గా నేలమీద మొగ్గ వెయ్యలేకపోయింది. కారణం ఆమె కాలి ఎముక విరిగింది. విరిగిన శబ్దం అందరికీ వినిపించింది. అక్కడున్న 32 వేలమంది ప్రేక్షకులు గొల్లుమన్నారు. ఆమెకి కళ్ళనీళ్ళు తిరిగాయి. ఇక రెండో అవకాశం ఉంది. మెలిక తిరిగిన ఎడమ కాలు రెండో మొగ్గకి ఏమవుతుందో తెలీదు కానీ ఆ క్షణంలో ఆమె క్రీడాకారిణి కాదు. ఓ దేశపు ఘనత. ఓ దేశ చరిత్రకి ప్రతినిధి. స్ట్రగ్ పంటితో కిందపెదవిని నొక్కిపెట్టింది. ఐదీమతో చెమటని తుడుచుకుంది. విరిగిన కాలుతో గాలిలోకి ఎగిరింది. ప్రేక్షకులు హాహాకారాలు చేశారు. వారి ఊపిరి నిలిచిపోయింది. వారిదేకాదు – ప్రపంచమంతా చూస్తున్న ప్రతిప్రేక్షకుడి పరిస్థితీ అదే. వాల్ట్ మీద నుంచి ఎగిరి నేలమీద నిలిచింది స్ట్రగ్. మరికొన్ని ఎముకలు విరిగాయి. విరగడం అందరికీ తెలుస్తోంది. నేలమీద 'నిలవడం' అన్నది కేవలం క్షణకాలం. నిలబడి నమస్కారం చేసింది. అంతే. కుప్పలాగ కూలిపోయింది. ఆమె కోచ్ బేలా కెరోల్నీ పరుగున వచ్చి ఆ పిల్లని రెండు చేతుల్లోనూ ఎత్తుకున్నాడు.

"ఇక ఆస్పత్రికి వెళదామా?" అంది ఆ అమ్మాయి కళ్ళు వర్షిస్తూండగా.

"కాదమ్మా. ముందు స్వర్ణాన్ని అందుకోవాలి" అని వేదిక దగ్గరికి ఆమెని ఎత్తుకు నడిచాడు.

**ఏ తల్లులు కన్న దేవతలు వీరు!**

**ఆ పిల్లకిప్పుడు 33 సంవత్సరాలుండి ఉంటాయి. పెళ్ళిచేసుకుని పిల్లల్తో ఆనందంగా, గర్వంగా గడుపుతూంటుంది. కానీ ప్రపంచానికి 1996 లో ఆ ఒక్కక్షణం ఘనీభవించింది!**

ఏకాగ్రత, లక్ష్యశుద్ధి, వ్యక్తిశీలం, ప్రౌఢిమ, అకుంఠిత దీక్ష – ఇంకేదయినా, ఏమయినా – వీటి సమగ్ర రూపమే – స్థితప్రజ్ఞత్వం.

చరిత్రను అలా ఘనీభవింపజేసిన స్థితప్రజ్ఞుడు – సచిన్ టెండూల్కర్!

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి

gmrsivani@gmail.com






# ఇద్దరు 'మంధర'ల కథ

**అక్టోబర్ 27, 2008**

పార్లమెంటులో మూడొంతులు స్త్రీలు ఉండాలని ఇటీవలి సంవత్సరాలలో దాదాపు అన్ని పార్టీలూ అంటూ - ఏ పార్టీ ముందుకురాని 'ఆత్మవంచన', మన రాజకీయ వ్యవస్థ హిపోక్రసీకి అద్భుతమైన నిదర్శనం.

వంట గదుల్లోంచి వరండాలోకి రావడాన్నే సరిగా అర్థం చేసుకోలేని పురుషాధిక్యత - సంసారిక వ్యవస్థలో ఇంకా ఉండడానికి - ఎంత పెద్ద కబుర్లు మైకుల ముందు చెప్పినా అధికారాన్ని, అజమాయిషీని స్త్రీల చేతుల్లో పెట్టడానికి సిద్ధంగా లేని పురుషాధిక్యత మన రాజకీయాల్లో ఉండడానికి - ఈనాటి వ్యవస్థ సాక్ష్యం చెపుతుంది.

ఇది ఒక ఎత్తు.

రాజకీయ రంగంలో అంతర్జాతీయంగా ఘనతని సాధించిన గోల్డామేయర్, మార్గరెట్ థాచర్, ఇందిరాగాంధీ, నిన్న మొన్నటి చంద్రికా కుమారతుంగ - వీరంతా వారి వారి స్థాయిలలో మహిళలకు గౌరవాన్నీ, గర్వాన్నీ పెంచిన నాయకులు.

ఇది మరొక ఎత్తు.

మరి ఇవాళ్టి సంగతి ఏమిటి? ఎవరి పొట్టవారు నింపుకోవడం, వీలయితే మేసేసుకోవడం ఈనాటి రాజకీయాలలో 'మహిళ'ల మూల సిద్ధాంతం. ఈనాటి మహిళానాయకుల్ని చూసి 'మగవాళ్ళు' బెదరడానికి - ఇంకా ఘాటుగా చెప్పాలంటే - ఇప్పుడున్న నివృత్తి చాలు, ఇంతకంటే వీరు ఊడబొడిచేదేమీలేదని పెదవి విరవడానికి కారణమయిన ఇద్దరు 'భద్ర' మహిళల వీరంగాన్ని ఈ మధ్యనే దేశం చూసింది.

మొదటిమహిళ - మమతా బెనర్జీ. ఆవిడకి పరిశ్రమల కన్న రైతుల శ్రేయస్సు ముఖ్యం. "టాటా బాటా నా కనవసరం" అన్నది ఆమె మాట. పదకొండు వందల రైతులు పొలాలు ఇవ్వగా, మిగిలిన 300 రైతులలో కొందరు మెత్తబడగా - వారిని వెనకేసుకొచ్చిన స్త్రీ మూర్తి మాత్రం మెత్తబడలేదు. సింగూర్ ఫాక్టరీ చుట్టూ 21 చోట్ల వేదికలు నిర్మించి జరిపిన ధర్నాకి రోజుకి కోటి రూపాయలు ఖర్చవుతుందట. కాగా, ప్రపంచమే నివ్వెరపోయి చూసే ఓ గొప్ప పరిశ్రమ - కొని వేలమందికి దశాబ్దాలు అన్నం పెట్టగల పరిశ్రమ రాష్ట్రంలో నిలదొక్కుకోవడం ఎవరికి ఇష్టం లేదు? రోజుకి కోటి రూపాయలు ఖర్చు చేసయినా ఆ పరిశ్రమని ఆపే 'ఇతర' పారిశ్రామిక వేత్తలకి అవసరం లేదు. ఈ రాచకార్యానికి కావలసిన పాచిక ఎవరు? మమతా బెనర్జీ. ఖర్చు రోజుకి కోటి అయితే తీరా కార్యాన్ని సాధించాక తనకి దక్కేది ఎంత? అది చిదంబర రహస్యం.

ప్రజలు, రాష్ట్రం, ఆర్థిక వ్యవస్థ, భవిష్యత్తు - ఇలాంటి 'బూతు'మాటలు ఈ 'లేడీ'నాయకురాలికి అనవసరం. రాజకీయమయిన అభిప్రాయాలు ఏవైనా రాష్ట్రానికి జరిగే మేలుకి చెయ్యి కలిపే 'అలవాటు' నేటి రాజకీయ వ్యవస్థ నుంచి ఏనాడో శలవు తీసుకుంది. ఇంతకూ ఈ ఘోరమయిన దుర్ఘటనకి సారథి - ఒక స్త్రీ!

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

మరోసారి కథ. ఉత్తర ప్రదేశ్‌లో రాయ్‌బరేలీలో 1200 ఎకరాల స్థలంలో రైలు పెట్టెలు తయారు చేసే ఫ్యాక్టరీని తలపెట్టింది కేంద్రం. ఓ సంవత్సరం క్రిందట ఈ ఫ్యాక్టరీకి సోనియా గాంధీ, లల్లూప్రసాద్ గారూ శంకుస్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరీవల్ల కొన్ని వేల కుటుంబాలలో కొత్త వెలుగు తొంగి చూస్తుంది. ఎన్నెన్నో ఏళ్ళుగా నిర్మించిన పెరంబూరు ఫ్యాక్టరీ ఆ ప్రాంతాన్ని ఓ కొత్త ప్రగమనం చేయగా, ఈనాటి ఈ ఫ్యాక్టరీ మరింత ఆధునికమైన నిర్మాణం ఎంత అభ్యుదయాన్ని తీసుకురాగలదు?. న్యాయంగా గుజరాత్ నరేంద్ర మోడీలాగా, మహారాష్ట్ర విలాస్‌రావ్ దేశ్‌ముఖ్‌లాగా, కర్నాటక ఏడ్యూరప్పలాగా, ఆంధ్రప్రదేశ్ రాజశేఖర్ రెడ్డిలాగ ఉత్సాహంగా, ఆనందంగా ఆహ్వానించవలసిన పరిణామం. అయితే ఇందులో ఓ లొసుగు ఉంది. రాయ్‌బరేలి సోనియాగాంధీ నియోజకవర్గం. ఆమె కేంద్రాన్ని పాలించే పార్టీ నాయకురాలు. రాబోయేవి ఎన్నికలు. ప్రస్తుత నాయకత్వం బహుజన సమాజ్ పార్టీ మాయావతిది. ఫ్యాక్టరీ పర్మిషను వల్ల కాంగ్రెసుకి మేలు జరిగితే? మరి ఏం చెయ్యాలి? అక్టోబరు 14 న భూమి పూజకి సోనియాగాంధీ వెళ్ళనున్నారు. 12 న ఆ స్థలం కేటాయింపుని మాయావతి రద్దు చేసింది. కోర్టు ఆ రద్దును నిలిపివేస్తూ ఉత్తర్వు చేసింది. సోనియాగాంధీ తన నియోజక వర్గంలో సభను ఒక సమావేశాన్ని జరపాలనుకున్నారు. జిల్లా అధికారులు అందుకనా నిరాకరించారని రాజకీయాలు, నాటిని సభకు నాయకులు ఎంత నేతారు ప్రాంతీ ఓటరాపరాల్లో ఇంతవరకు మంది ఉపాధుల అవ్వనేదు. ఈ ప్రహసనాన్నికి మూలాల విలాసం - ఒక స్త్రీ!

ఒకనాటి రాజకీయాల గాంభీర్యాన్ని ఇప్పుడు గుర్తుచేసుకోవడంలో తప్పులేదు. బీహారులో ఉన్న, దర్భాంగాలో ఏర్పాటులాలని అంతాడు ఆంధ్రాలో సెమ్మె జరిగింది. చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అప్పుడే ఇప్పుడు మొన్నటిదాకా మరో రెండు దర్భాంగాలను సొంతగు రాష్ట్రాలలో ఏర్పరచనున్నట్టు కేంద్రం ప్రకటించింది. తమిళనాడులో అన్ని పార్టీలూ ఏకమయి - బీహారు దర్భాంగాకి కొన్ని సంవత్సరాల ముందే పెంట దర్భాంగాన్ని సాధించుకున్నాయి. మరొక అద్భుతమైన - రాజకీయ ప్రౌఢిమను నిదర్శనం - కాదేది జరాల తగాదా కేంద్రంలో ఎంతటి కోటల్లో జయంతిత ప్రభుత్వం అధికారంలో ఉంది. అయినా రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్రీయ పార్లమెంటు సభ్యుడు నాగప్పిలి రామమూర్తి రాజీనామా చేశారు. జయంతిత ప్రభుత్వం అయన్ని అభినందించి అయనకి సత్కారం చేసింది. అయితే ఇది ఒకనాటి రాజకీయ సౌశీల్యానికి ప్రతీకలు. ఇప్పుడు మనమున్నది ఇద్దరు 'మంత్రు'లు.

అయ్యా, ఈ కాలమ్ చదివాక పార్లమెంటులో ప్రజాస్వామ్యం ఆదరాభ్య ఉండాలనే ఆలోచనకి తొందరు మద్దతునిస్తారా? ఇది బేతాళుని ప్రశ్నలాంటిది. ఇప్పుడంటే సోనియా అన్నం పెట్టడం ఇష్టే - కాదేం ఉద్యోగాలో - ఈ దేశం అభ్యోగానికి ఈ 'మహిళ'లు ఎంత అద్భుతమయిన ప్రజాస్వామ్య సంప్రదాయంలో మన కళ్ళముందే రెండు అపూర్వమయిన 'మహిళా'లున్నాయి.

అయితే రాజకీయాల స్థాయి ఇప్పటి తరం పరిశీలించుకోనక్కర్లేదు, లేదా దీనికి కేవలం ఇద్దరు 'ఆడవాళ్ళ' వివాదంగా మిగిలిపోయింది రాజకీయమనడం - మళ్ళీ మన పురుషాధిక్య అహంకారమేమో! (నేను గమనించని కాలమిస్తున్నానేమో తేదీని మరచిపోకూడదు)

ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి నేరుగా తెలియచేయండి

gmrsivani@gmail.com

ఆలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్

శ్రీ
కౌముది

వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# నేల మీద చందమామ

నవంబర్ 3 2008

చాలా సంవత్సరాల క్రితం శ్రీహరికోటలో పని చేసే సిబ్బంది నన్ను ఉగాది సభలకి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. నేనూ, మిత్రులు చంద్రమోహన్, మల్లెమాలగారూ వెళ్ళాం. మా ఉత్సాహం సభకాదు. శ్రీహరికోటలో ఉపగ్రహ ప్రయోగ కేంద్రాన్ని చూడడం. మమ్మల్ని రోదసీ నౌక చివరి మొనదాకా తీసుకువెళ్ళారు. ప్రతీ విభాగాన్నీ అదేదో వింత ప్రపంచంలాగ విస్తుపోతూ చూశాం. అదొక అపూర్వమైన అనుభవం. 40 సంవత్సరాల క్రితమే చంద్రుని మీద మనిషిని నిలిపిన దేశం అమెరికా. హ్యూస్టన్‌లో 'నాసా'ని ఇటీవలే సందర్శించాను. 'చంద్రశిల'ని నా చేతులతో తాకి పులకించాను. అది మరో గొప్ప అనుభూతి.

40 సంవత్సరాలు ఆలస్యంగా భారతదేశం చంద్రమండలానికి ప్రయాణాన్ని ప్రారంభించింది. రోదసిని జయించాలనే కలలుగన్న స్వాప్నికుడు నెహ్రూ - తన హయాంలోనే ఆ విభాగాన్ని ఉంచుకుని విక్రం సారాభాయ్‌కి ఆ పనిని అప్పగించారు. తరువాత దాదాపు 40 ఏళ్ళు ఈ విభాగం నిద్రపోయింది. ఎందుకని? గొంగళిలో వెంట్రుకలు ఏరుకునే రాజకీయ వ్యవస్థకి రోదసీ యాత్రకీ, సాంకేతిక వికాసానికి 'ముంది' ఏమిటో అర్థం కాలేదు. ఈలోగా అయిదు దేశాలు చంద్రుడిదాకా వెళ్ళాయి. మనది ఆరో దేశం.

దాదాపు ప్రయోగించిన ప్రతీ నౌక సత్ఫలితాన్ని సాధించిన నేపథ్యంలో 14 దేశాలు మన పరిశోధన పట్ల విశ్వాసంతో తమ పరిశోధనా యంత్రాలను ఈ నౌకతో చేర్చారు. ఇది ఒక్కటి చాలు భారతదేశపు విజయంగా చెప్పుకుని గర్వపడడానికి. ఏడంతస్తుల ఎత్తున్న, బరువైన 50 ఏనుగుల బరువున్న ఈ నౌక నాలుగేళ్ళ అవిరామ కృషి తర్వాత అక్టోబరు 22 ఉదయాన చంద్రమండలానికి బయలుదేరింది. దీని ఖర్చు ప్రపంచమంతా విస్తుపోయే చేసేంత తక్కువ(ట). 386 కోట్లు.

నాకనిపిస్తుంది. మన రాజకీయ నాయకులకి ఇలాంటి కేంద్రాలలో ఏం జరుగుతుందో అర్థంకాకపోబట్టేగాని ఈ పాటికే శ్రీహరి కోట నుంచి - ఇంధనాన్ని, అల్యూమినియాన్నీ, ఆఖరికి సిమెంటు దగ్గర్నుంచి వైర్లదాకా అన్నీ దొంగలారీల కెక్కించి అమ్మేసుకునేవారని. **అప్పుడప్పుడు 'అజ్ఞానం' మన శ్రీరామరక్ష.**

ఈ బృందానికి అధిపతి ఒకాయన ఉన్నాడు. ఆయన పేరు అన్నాదురై. ఆయన ఓ మామూలు బడిపంతులి కొడుకు. అర్జున్ సింగుగారు కోట్లు కట్టిస్తున్న ఐ ఐ ఎమ్‌ల దాకా పోయే స్తోమతు ఆయనకు లేదు. మామూలు బడిలో చదువుకున్నాడు. శ్రీహరికోటలో అతని గదిలో 'ఎయిర్ కండిషనర్' కూడా లేదట! అయినా తన సుఖాలకీ, వేతనాలకీ 'ఉద్యమాలు' చేసి 'జాతి'కి చెందినవాడు కాడు. అందుకే చంద్రుని వేపు దృష్టిని సారించగలిగాడు!

ఎప్పుడయినా అవినీతి ఆలోచించేవాడి బుర్రలోనే పుడుతుంది. కడుపు నిండినవాడి మెదడులోనే 'కంపోస్టు' ఎరువు వేసిన మొక్కలాగ పెరుగుతుంది. ఆకలితో ఉన్నవాడికీ, ఆత్మశుద్ధి ఉన్నవాడికీ ఈ ధ్యాస ఉండదు. అపూర్వమయిన మేధస్సుని స్వప్రయోజనాలకి ఎలా తాకట్టు పెట్టవచ్చునో మన పొరుగు దేశంలో ఒక్క ఎ.క్యూ.ఖాన్ మహాశయుడిని చూసి తెలుసుకోవచ్చు. అతనికి మద్దతు పలికిన ఆ ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవచ్చు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
మీ మనసుకు సాహితీ వెన్నెల
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

'కన్యాశుల్కం'లో బండివాడికి గిరీశం రాజకీయ ఉపన్యాసం ఇస్తే, అంతా విని "అయితే మా ఊరిలో కాన్స్టేబులుకి ఎప్పుడు బదిలీ అవుతుందంటారు?" అంటాడు బండివాడు. డబ్బుని మరిగే నాయకులకీ, ఇలాంటి ప్రశ్నలను ఊహించనయినా ఊహించలేని 'వేలూరు' జనానికీ - ఇన్ని కోట్ల ఖర్చువల్ల దేశానికి ఒరిగిందేముందన్న అనుమానం రావచ్చు - మనదేశంలో ఇంకా చాలామంది 'బండివాళ్ళు' ఉన్నారు!

ఒకనాటి ఉపగ్రహ ప్రయోగ ఫలితమే - ఇవాళ చేతిలో మీట నొక్కితే భూగోళానికి అవలి వేపుకి పలకరించే ఫోన్ల సౌకర్యం, వాతావరణ విజృంభణ, ప్రకృతి వైపరీత్యాలు -తుఫానులూ, సునామీలూ, భూకంపాల గుర్తింపు - ఇలా ఎన్నో....

చంద్రమండలం మీద ఖనిజ సంపద ఏమిటి? అక్కడ నీరు ఉందా? వాతావరణాలు ఏమిటి? - ఇలాంటి కొన్ని వేల వివరాలను 14 దేశాలలో శాస్త్రజ్ఞులు సేకరించబోతున్నారు. అరబ్ దేశాలలో చమురు ముడి సరుకు ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల అవసరాలను, 'అనవసరాలను' తీరుస్తోంది. అలాంటి ఒక్క ముడి సరుకు చంద్రమండలం మీద లభ్యమయితే!

ఇంతేకాదు. మరొక విభాగంలో 180 మంది పనిచేస్తున్నారు. వీరు పరిశోధనల వల్ల సాంఘిక ప్రయోజనాలను పరిశీలించే నిపుణులు, వీరుకాక మనస్తత్వ నిపుణులు. వీరంతా ఈ ప్రయోగాలవల్ల - రకరకాల రంగాలలో సగటు మానవుడికి లభించబోయే ప్రయోజనాలను శాస్త్రీయంగా పరిశీలిస్తున్నారు.

ఇవాళ ఏ రంగం చూసినా గుండె తరుక్కుపోయే స్థితిలో ఉంది. మేధస్సు పెట్టుబడిగా కాక 'కులం' పెట్టుబడిగా అన్నిరంగాలలోనూ వొచ్చేవారు రావాలనే రాజకీయ ప్రలోభం ఎల్లెడలా స్వైరవిహారం చేస్తోంది. రాజకీయ రంగం ఘనతని ఓ మమతా బెనర్జీ, ఓ మాయావతి చెపుతుంది. ప్రాంతీయ దురభిమానానికి తలమానికమైన ఉదాహరణలు - రాజ్ థాకరే, కరుణానిధి. మతఛాందసానికి - నరేంద్రమోడీ.

ఈ నేపధ్యంలో కేవలం వైజ్ఞానిక ప్రయోజనమే లక్ష్యంగా చిత్తశుద్ధితో కృషి చేసే ఇస్రో వంటి సంస్థలు 'అవినీతిమయ' భారతదేశంలో 'పుట్టుమచ్చలు'లాగ కనిపిస్తాయి. పుట్టుమచ్చ మనం కావాలంటే పుట్టేది కాదు. జన్మ స్వభావం. ఈ దేశంలో నిజాయితీ, చిత్తశుద్ధీ అలాంటివే!

ఈ చంద్రయానాన్ని చూసినప్పుడు నాకు ఆకాశం వేపు చూసి గర్వపడాలనిపించదు. కలుషితమయిన ఈనాటి సామాజిక విషవలయంలో ఇంకా ఇలాంటి మేధావి వర్గం మన దేశంలోనే ఉందా అని ఒక్కసారి నాకు నేనే వీపు చరుచుకుని నన్ను నేనే గిల్లుకోవాలనిపిస్తుంది.

మరి ఇందుతో రిజర్వేషన్లు? - బడుగు వర్గాలకు న్యాయం? - వేతనాల పెంపుకి ధర్నాలు? - ఐ.ఏ.ఎస్.ల 'భారతీయ' అవతారాలు? - అధికారుల అహంకార ప్రవర్తన? - మహిళా సిబ్బంది లైంగిక వేధింపులు? -

మాక్కొంచెం టైమివ్వండి సార్! అచిరకాలంలోనే అటువేపూ వస్తాం -

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




# సూర్యగ్రహణం

నవంబర్ 10, 2008

చార్లీ చాప్లిన్ ప్రసిద్ధ చిత్రం 'ది కిడ్' సినిమా ఎడిటింగ్ జరిగే రోజుల్లో ఓ చదరంగం ఛాంపియన్ - బాల - మేధావి - శామ్యూల్ రెషెవ్‌స్కీ, స్టూడియోకి వచ్చాడు. ఆ కుర్రాడి వయస్సు కేవలం ఏడేళ్ళు. అతనికి ఇద్దరు మేనేజర్లు. ఆ కుర్రాడు ఎప్పుడూ ముటముటలాడుతూ, ఎవరితోనూ కరచాలనమైనా చెయ్యడని ముందుగా చాప్లిన్‌ని హెచ్చరించారు.

ఎడిటింగ్ టేబులు దగ్గర కూర్చున్న చాప్లిన్ దగ్గరికి వచ్చి నిలబడ్డాడు ఛాంపియన్. అతన్ని మహానుభావుడుగానే అందరూ పరిగణిస్తున్నారు. కాని చాప్లిన్ అతన్ని ఓ పసివాడిగా సంభావించాడు. "నీకు రేగిపళ్ళంటే ఇష్టమా?" అని రహస్యంగా అడిగాడు. కుర్రాడి కళ్ళు పెద్దవయాయి. ప్రతిక్షణం పోగొట్టుకుంటున్న పసితనం మేలుకుంది. 'ఓహో!' అన్నాడు. "అయితే పెరట్లో చెట్టుంది. వెళ్ళి నీక్కావలసినవి కోసుకుని నాకూ కొన్ని తే" అన్నాడు. కుర్రాడు పరుగెత్తుకువెళ్ళాడు - అతని మేనేజర్లు నిర్ఘాంతపోయి చూస్తుండగా.

ఆ సాయంకాలం 20 మంది పేరుమోసిన ఆటగాళ్ళతో ఒకేసారి ఈ కుర్రాడు ఆడే ప్రదర్శన. తదనంతరం చాప్లిన్‌తో విందు.

చాప్లిన్ ప్రదర్శనకి వచ్చేసరికి - గుర్రపుడెక్క ఆకారంలో ఉన్న బల్ల చుట్టూ 20 మంది ఉద్దండులు కూర్చుని ఉన్నారట. అందులో అమెరికాలో పేరు మోసిన డాక్టర్ గ్రిఫిత్ ఉన్నారు. ఆయన వృద్ధుడు. రెషెవ్‌స్కీ, కాళ్ళ బల్లని చూడటానికి ఎత్తయిన ప్లాట్‌ఫారం వేశారు. అందరితోనూ అభిమన్యుడిలాగ ఆడుతున్నాడు.

చాప్లిన్‌ని చూడగానే ఒక నిముషంలో వచ్చేస్తాను అని సంజ్ఞ చేశాడు. తేలిగ్గా వరుసగా పదిమందిని పెద్దన్నే ఓడించాడు. ఇంకా గ్రిఫిత్ సతమతమవుతున్నాడు. కుర్రాడికి విసుగు. "ఆడండి" అని తొందర పెట్టాడు. ముసలాయన నొసలు నిమురుతున్నాడు. చిరాగ్గా కుర్రాడు అన్నాడు "లాభం లేదు. మీరు ఈ పావు కదిపితే, నా బిషప్‌తో ఎత్తుతో మీ ఆట కట్టు. ఇటు వస్తే కింగ్‌తో ఆటలో కట్టు. ఇటు వస్తే నైట్‌తో ఎత్తు. మీరు నన్ను జయించలేరు. డ్రా కి ఒప్పేసుకోండి" అన్నాడు. ముసలాయన తలొంచాడు.

చాప్లిన్ అంటాడు: వయస్సుకి మించిన మేధస్సు ఆ చిన్ని శరీరాన్ని ఎంత అలిసిపోయేటట్టు చేస్తోందో అతని ఎర్రబడిన ముఖంలో, పాలిపోతున్న కళ్ళలో తెలుస్తోంది. ఆ పసివాడి ఆరోగ్యం దెబ్బతింటుందన్న విషయం అర్థమవుతోంది.

ప్రపంచం ఆశ్చర్యపోయేలాగ క్రామ్నిక్‌ని జయించి మూడోసారి తాను ఛాంపియన్‌నని నిరూపించుకున్న విశ్వనాథన్ ఆనంద్ విజయాన్ని తెలుసుకున్నప్పుడు నాకీ సంఘటన గుర్తుకొచ్చింది.

'చదరంగం' బుద్ధికి సంబంధించిన వినోదం. (అలాగని బంతి ఆట, క్రికెట్ బుద్ధిలేనివాళ్ళు ఆడే ఆటని కాదు. అయితే ఆ నాటి బెర్నార్డ్‌షా అన్నాడు!) కనుక ఏ దేశంలో నయినా - కేవలం తెలివిగా చదరంగం అందరినీ ఆకర్షించే వినోదం కాదు. అయితే దాదాపు రెషెవ్‌స్కీ వయస్సునుంచే ఈ ఆటని ఒడిసి పట్టుకున్న కుర్రాడు మనదేశంలో ఉన్నాడు. విశ్వనాథన్ ఆనంద్. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే ఇతను తన పదహారవ ఏటనే అర్జున్ అవార్డ్ పుచ్చుకున్నాడు. పద్దెనిమిదో ఏట పద్మశ్రీ అయాడు. మరో ఎనిమిదేళ్ళకి పద్మభూషణ్ అయాడు! బాబీ ఫిషర్, గారీ కాస్పరోవ్, ఇప్పుడు వ్లాదిమిర్ క్రామ్నిక్ వంటి వారిని ఓడించాడు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

పసితనాన్ని నష్టపోయి - దేశానికి గొప్పతనాన్ని ఆర్జించి పెట్టిన లక్షలమంది మేధావులలో ఆనంద్ ఒకడు. ఇది వ్యక్తిగా అతని నష్టం. వ్యవస్థ గర్వపడే విషయం. క్రామినిక్‌ని ఓడించిన విజయం నిస్సందేహంగా అతన్ని ప్రపంచ ఛాంపియన్‌ని చేసింది. ఈ విజయానికి రోజుకి 5 గంటల చొప్పున 6 నెలలు శ్రమించాడు. ఇది అనితర సాధ్యం.

ఇలాంటి విజయాల్ని అందరూ చూసే దృష్టితో చూడాలని నాకనిపించదు - నాకు కనిపించేదీ, అనిపించేదీ అందరికీ అనిపిస్తూనే ఉంటుంది కనుక. [illegible] చూసి తేగుత్తు కోల్పోయిన ఓ పసివాడిని చెప్పుకోవడం, 20 మంది మేధావులతో ఆడుతూ పసితనాన్ని నష్టపోతున్న ఏడేళ్ళ కుర్రాడి ఆలాపన నాకు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.

ఆనంద్ విజయాన్ని ప్రపంచమంతా హర్షించింది. ఓ టీవీ ఛానల్లో ఒకావిడ ఆనంద్ తల్లిదండ్రులని పలకరించింది. 75 - 80 ఏళ్ళ వయసువాడు ఆనంద్ తండ్రి విశ్వనాథన్. తల్లిదీ దాదాపు అదే వయస్సు. అన్ని ప్రశ్నలూ అడిగాక ఓ ప్రశ్న అడిగింది 'మీ అబ్బాయి మీ దగ్గర లేకపోవడం మీకు బాధగా ఉంటుందా?" అని. (ఆనంద్ స్పెయిన్‌లో ఉంటున్నాడు). ఒక లిప్త ఆగింది తల్లి. "అవును, మావాడు దగ్గర లేకపోవడం బాధగా ఉంటుంది" అంది. ఆ క్షణంలో ఆమె కళ్ళు చెమరిస్తే - టీవీ కెమెరా ఆ తడిని పట్టుకోలేకపోయింది. పక్కన ఉన్న తండ్రి - ప్రశ్న అడగకుండానే చెప్పాడు " అవును. నేనూ మా అబ్బాయిని మిస్ అవుతాను" అని.

ప్రపంచ ఛాంపియన్ ఆనంద్ కూడా తల్లితండ్రులకు ఇవ్వలేనిది ఒకటుండిపోయింది. అది తల్లిదండ్రుల హక్కు. ఈ ప్రపంచంలో ఎంతమంది తల్లిదండ్రులు ఆనందాన్ని బిడ్డలనుంచి నష్టపోతున్నారు.

ఆనంద్ ఇంత గొప్పవిజయమూ ఆ తల్లితండ్రుల సమాధానం ముందు కుప్పలా కూలిపోయింది. చదరంగం, క్రికెట్, చదువు, సంపాదన - ఏదయినా కానీ డెబ్బయ్యో పడిలో ఉన్న తల్లిదండ్రుల కళ్ళముందు కూలిపోతాయి. కొడుకు సమక్షంలో ఉండే వందమంది క్రామినిక్‌లను జయించిన ఆనందం తల్లిదండ్రులది.

నా కొడుకులూ, మనవలూ నా సమక్షంలో నా దగ్గరే ఉన్నారు. ఆ ఒక్క కారణానికే ఆనంద్ కన్నా నా విజయం గొప్పది.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




# అభినవ నవాబులు

నవంబర్ 17, 2008

హైదరాబాదు నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ గొప్ప పండితుడు, కవి. ఆ రోజుల్లోనే ఒక విశ్వవిద్యాలయం (భారత దేశంలో ప్రాచీనమయిన విశ్వవిద్యాలయాలలో ఉస్మానియా రెండవది. మొదటిది కాశీ విద్యాలయం), ఒక రేడియో (దక్కన్ రేడియో), ఒక రైల్వే, ప్రత్యేకమయిన కరెన్సీ ఇవన్నీ ఏర్పరచిన పాలకుడు. మోక్షగుండం విశ్వేశ్వరయ్యని పిలిపించి – ఆరోజుల్లోనే డాముల్ని నిర్మించినవాడు. అయితే 'విజ్ఞానం' కొందరి చేతుల్లోనే ఉండడం వల్ల – ప్రజలు వెనకబడి ఉండడం వల్ల – తన అధికారానికి ముప్పులేదని నమ్మినవాడు. బ్రిటిష్ వారి మద్దతుతో ఈ దుర్మార్గాన్ని దశాబ్దాల పాటు సాగించినవాడు.

"తెలంగాణము రైతుదే .. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే" అని గర్జించాడు దాశరథి.

ఇప్పుడీ విషయం తవ్వుకోడానికి ఓ కారణం ఉంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ నాయకులు – రకరకాల తాయిలాలను ఎర చూపి నిస్సహాయులయిన ప్రజల నోరూరిస్తున్నారు. వాళ్ళ అవసరాలను మాత్రమే తీర్చి తన పబ్బం గడుపుకోవడం అలనాటి నవాబు చేసిన పని. చదువుకునే కుర్రాళ్ళకి ఉచితంగా సైకిళ్ళు, రైతులకు సొంతలా నర్సీలు, కలర్ టీవీలు, చవకగా బియ్యం పంపిణీలు – మీ ఇష్టం. నేలబారు ఓటరు దైనందిన అవసరాల 'ఎర'ని ఓట్లుగా తర్జుమా చేసుకోవడం నేటి రాజకీయ వ్యూహంలో భాగం. ఈ పనిని ప్రాంతీయ పార్టీలన్నీ ఢంకా భజాయించి – ఒకరిని మించి మరొకరు సాగిస్తున్నారు. అప్పటికి కడుపు నింపుకుని, చిన్న చిన్న సౌకర్యాలకు చంకలు గుద్దుకుని – నేలబారుఓటరు బాలెట్ పేపరు మీదా తన మద్దతుని గుద్దుతున్నాడు.

అలనాడు అన్నగారు కిలో రెండూ రూపాయలకి బియ్యం ఇచ్చారు. ప్రజలు ఉప్పొంగిపోయారు. ఈనాడు కరుణానిధిగారు కిలో రూపాయికే ఇస్తున్నారు. తడకి ఇటు వస్తే బియ్యం కిలో 24. అటు మార్కెట్‌లో కిలో 14. అప్పుడేం జరుగుతుంది? రూపాయి బియ్యాన్ని నేలబారు మనిషి వండుకు తినడు. అమ్ముకుని అలవాటయిన సారానీ, కల్లునీ సేవిస్తారు. లేదా మరేదో సౌకర్యాన్నో కొనుక్కుంటాడు. ఉపకారాన్ని ప్రభుత్వం బియ్యానికి కుదించింది. పేదవాడు దాన్ని మరేదో వస్తువుకి వర్తింపజేసుకుంటాడు. కోయంబత్తూరు దాటి తమిళ కేరళలో అడుగు పెడితే – కోలింఛాంపరా అనే గ్రామంలో బస్తాలతో 'కరుణానిధి మార్కు' బియ్యం దర్శనమిస్తాయి.

2006 లో ఈ పథకం ప్రారంభంకాగానే ఆంధ్రప్రదేశ్ పొలిమేరల్లో 300 టన్నుల బియ్యం దొంగరవాణా అవుతూండగా దొరికింది.

తేనీ జిల్లాలోంచి అడవులగుండా పొరుగు రాష్ట్రానికి బియ్యం గాడిదల మీద రవాణా అవుతుంది. ఒక్కొక్క గాడిదకీ మూడు రూపాయల ఖర్చు. ముందు నడిచే అద్దె గాడిదకి 300. ఒక్కొక్క గాడిద 50 కిలోల బియ్యం దాటేయిస్తుంది. ఈ బియ్యాన్ని దొంగ వ్యాపారి అక్కడ కిలో ఐదు రూపాయలకి అమ్ముతాడు. అతని సొమ్మేం పోయింది కనుక? ఆ మాటకి వస్తే నాయకుల సొమ్ము మాత్రం ఏం పోయింది కనుక!

తమిళనాడు ప్రభుత్వానికి ఓట్లు కావాలి. మామూలు ప్రజలకి నోట్లు కావాలి. బియ్యాన్ని నోట్లుగా తర్జుమా చేసి ఇచ్చే వ్యాపారి అందుబాటులో ఉన్నాడు. అవినీతికి అన్ని దశలలోనూ చక్కని సమన్వయం కుదిరిన సందర్భమిది. ఇచ్చే ప్రభుత్వం దగ్గర్నుంచి, పుచ్చుకునే మనిషి దగ్గర్నుంచి, పొరుగు రాష్ట్రంలో అమ్ముకునే మూడు వ్యాపారి దగ్గర్నుంచి, కొనుక్కు తినే పొరుగు రాష్ట్రం వినిమయుదారుడి వరకూ



ఎవరికీ ఎవరిమీదా ప్రేమ లేదు. ఒకరికి ఓటు కావాలి. మనసు లేని సంస్కారాల చుట్టూ ఏర్పడిన అద్భుతమైన 'అవకాశవాదుల' వలయమిది .

మరో గొప్ప లాయకీ. తమిళనాడునుంచీ దొంగతనంగా దిగుమతి చేసుకున్న పాండిచ్చేరీ దళారులు - ముంబైలో ఓ ప్రైవేటు బ్యాంకుకి 10 కోట్లకి ఈ బియ్యాన్ని తాకట్టు పెట్టారట! మీకు తమిళనాడు బియ్యం కర్ణాటకలో, పశ్చిమ బెంగాలులో, ఒరిస్సాలో ఎక్కడయినా దొరుకుతుంది. అవినీతి అంతర్యామి. 'దేశభక్తి' అంటువ్యాధి కాదు కాని 'ధనభక్తి' ఎయిడ్స్ లాంటిది.

"తమిళనాడు బియ్యాన్ని మా వాళ్ళు రోజూ తింటున్నారు. రోజూ 200 కిలోల బియ్యం నేనమ్ముతాను. నాకొచ్చే లాభం చాలు" అని పాలక్కాడులో ఓ టోకు వ్యాపారి వేదాంతిలాగ ముఖం పెట్టి ఆనందించాడు.

తమిళనాడు ప్రభుత్వం ఉచితంగా పంచిన కలర్ టీవీ. లు గుడిసెల్లో రంగు సినిమాలు చూపిస్తున్నాయా? పొరబాటు. అవి మారు వ్యాపారుల సంచుల్లో లాభాలుగా మారుతున్నాయి. కల్లు దుకాణాల్లో మిల్లీలుగా తర్జుమా అవుతున్నాయి.

ప్రజల అవసరాలను రెచ్చగొట్టే నాయకత్వానికీ, అలనాటి నవాబు పెట్టుబడిదారీ విధానానికీ పెద్దతేడా లేదు. పేదవాడికి కోహినూర్ వజ్రాన్ని ఇస్తే నెత్తిన అలంకరించుకోడు, అమ్ముకుని వదిలించుకుంటాడు. వ్యక్తి ప్రాథమిక అవసరాన్ని నిర్ణయించాల్సింది వ్యవస్థకాదు, అతని జీవితం, సంస్కారం. దాని పరిణితికి లేదా వ్యక్తి మానసిక, ఆర్థిక పురోగతికి వ్యవస్థ తోడ్పడాలి. అతని స్థాయిని మెరుగుపరచాలి. అవగాహనని పెంచాలి. అప్పుడు తనతోబాటు, తన చుట్టూ వున్న జీవితాన్ని మెరుగుపరచుకుంటాడు. అయితే అది ముందుచూపు, సమాజశ్రేయస్సు లక్ష్యంగా వున్న నాయకత్వం పూనుకోవలసిన విప్లవం. అంత వ్యవధి ఈ రోజుల్లో ఎవరికి వచ్చింది? అధికారం, పదవీ ఆశించే నాయకత్వానికి ఇలాంటి విప్లవాలతో పనిలేదు.

జాగ్రత్తగా ఆలోచిస్తే బియ్యానికీ, కలర్ టి.వి.లకీ , సైకిళ్ళకీ వర్తించినట్టే - ఈ అవినీతి, వోట్లకోసం వెనుకబడిన వారికి 'రిజర్వేషన్ల' తాయిలాలు కురిపించడానికీ వర్తిస్తుంది. అభ్యుదయానికి అడ్డదారి లేదు. అభివృద్ధికి దొడ్డితోవ పనికిరాదు.

అయితే 'రుచి' మరిగిన గుడిసెలో మనిషికీ, దగ్గరతోవని నడవాలని వెనకపడిన మనిషి పడే ఆత్రాన్ని సొమ్ము చేసుకునే అర్థాంతరపు అభ్యుదయానికీ, ఒకటే ముగింపు. వోట్లు ఎవరో అనుభవిస్తారు. లాభం మరెవరో పొందుతారు. అందాల్సినవాడు పొందాల్సిన 'మేలు' ఎప్పుడూ అటకమీదే వుంటుంది.

* * *

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




# సంస్కృతీ వికాసం

నవంబర్ 24 2008

**మానవుడు** పుట్టి రాతియుగం నాటి సంస్కారాన్ని ప్రదర్శించే దృశ్యాన్ని కేవలం వారం రోజుల కిందటే చూశాను. చదువుకుంటున్న - డిగ్రీలు చదువుతున్న - 20 మంది కుర్రాళ్ళు - తమ కాలేజీ ప్రాంగణంలో దుడ్డుకర్రలు పట్టుకుని - ఒక కుర్రాడిని చావబాదుతున్న దృశ్యం. ఆ దెబ్బలకి - కుర్రాడి శరీరంలో, మెదడులో ఎముకలన్నీ విరిగివుంటాయి. అలా మరో నలుగురిని కొట్టారట. ఈ దృశ్యం విశేషమేమిటంటే - ఆ ఘాతుక చర్య జరుగుతున్నప్పుడు - అక్కడే నిలబడి ఓ పోలీసు ఇన్స్పెక్టరూ, నలుగురు పోలీసులూ, మరో నలభైమందీ వినోదం చూస్తున్నారు! ఇది 2008 లో, ఓ రాష్ట్రరాజధానిలో, ఓకళాశాలలో డిగ్రీ చదువుతున్న యువకుల నిర్వాకం.

కందమాల్‌లో చర్చిలు తగలెట్టడం, మేలగాంలో బాంబులు పేల్చడం - ఇవన్నీ - ఈ సంఘటనతో పోల్స్తే చాలా నీరసంగా కనిపిస్తాయి. కారణం అవి - జరిగాక పదిమందికి తెలిశాయి. జరిపిన దుండగులు - జరపాలని నిర్ణయించుకుని కార్యాన్ని సాధించాక అందరికీ తెలిసివచ్చింది. ఈ సంఘటన అలాక్కాదు. కుర్రాడిని పదిమంది చావబాదుతుండగా పోలీసులూ, మిగతా మనుషులూ వినోదం చూస్తున్నారు.

కిందటి సంవత్సరమే డిగ్రీలు చదివే కుర్రాళ్ళందరూ కలిసి చదువు నేర్పిన గురువు మీద దండయాత్ర చేస్తే - ఆ గురువు అక్కడి కక్కడే ప్రాణం వదిలాడు. టీవీ కెమెరాల ముందే ఈ 'పవిత్రకార్యం' జరిగింది. అయినా ఇంతవరకూ ఎవరికీ శిక్షలు పడలేదు. ఈ మధ్య పార్లమెంటు కేసులో నిరపరాధి అని బయటపడిన (అన్నారే?) మీద మరో డిగ్రీ చదువుకునే కుర్రాడు - ముఖం మీద ఉమ్మడం స్పష్టంగా టీవీల్లో చూపించారు.

తరువాతి తతంగం - ఈ దేశంలో అందరికీ తెలిసిందే అక్కడ లేని కాలేజీ ప్రిన్సిపాలుని తొలగించారు. అక్కడలేని పోలీసు కమీషనర్‌ని తొలగించారు. కాని అక్కడ ఉండి వినోదం చూస్తున్న అయిదుగురు పోలీసుల్ని కేవలం బర్తరఫ్ చేశారు! ఎంత వినోదాత్మకం! ఎక్కడ ఎటువంటి అన్యాయం జరిగినా కలుగజేసుకోవాల్సిన బాధ్యతగల పోలీసుల్ని బర్తరఫ్ చెయ్యడమా? వారిని వెంటనే అరెస్టు చేసి జరిగిన దారుణానికి సహాయపడినవారి మీద కేసు పెట్టాలి కదా? అయ్యా, ఇది భారతదేశం. 2008

ఎందుకు ఈ అనర్థం జరిగింది? దళితులకీ, అగ్రకులాల వారికీ మధ్య స్పర్ధలుకారణమట. తరచుగా ఈ కాలేజీలో జరిగే ఘర్షణలలో తలకి గాయమయి మన్నపడిన ఓ కుర్రాడు ఈ విషయాన్ని చెప్పాడు.

ఈ పిల్లల తండ్రులు - అవే అంతరాల్ని వోట్ల కోసం, పదవుల కోసం - వేరే రంగాల్లో వాడుతున్నారు. ఇక్కడ చదువుకునే దశలోనే వాళ్ళ పిల్లలు రేపటి నాయకులుగా తర్ఫీదు అవుతున్నారు. ఈ వాక్యాలు రాస్తున్నప్పుడు నాకు తృప్తిగా లేదు. ఇంట్లోకి వచ్చిన పాముని భయంతో, కసితో ఎలా చావగొడతామో మీరూహించగలిగితే - ఈ 'చదువుకున్న' కుర్రాళ్ళ దౌష్ట్యాన్ని స్థూలంగా చెప్పినట్టు లెక్క.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

నిన్న ఈ దేశపు అత్యున్నత న్యాయపీఠాన్ని అలంకరించిన ప్రధాన న్యాయమూర్తి - సుప్రీం కోర్ట్ ఛీఫ్ జస్టిస్ - గి.బాలకృష్ణన్ గారు - ఆయన దళితులు - ఓ మాట అన్నారు: అయినదానికీ, కానిదానికీ అలజడులు రేపి, జనజీవితాన్ని అతి 'లేకి' కారణాలకి కల్లోలం చేసే రాజకీయ నాయకులు, పార్టీలు - తమ తమ స్థానాల్ని బలం చేసుకునే లక్ష్యంతోనే పనిచేస్తున్నారు. ఇటువంటి తిరోగామి చర్యలు ఈ దేశపు రాజ్యాంగమూల సూత్రాలకే నిప్పుపెడతాయి. ఇంకో మాట: కులం, మతం, లింగభేధం, వర్ణం, ప్రాంతీయత వంటి కారణాలు చాలా పకడ్బందీగా, అతి హేయంగా 'హింస'ని వివిధ ప్రాంతాలలో ప్రోత్సహిస్తున్నారు.

ఈ ఆవేదన వెనుక - ఓ రాజ్‌ఠాకరే, ఓ లల్లూపసాద్, ఓ ఖంటమూల్, ఓ కాశ్మీర్, ఓ చెన్నై కాలేజీ విద్యార్థులు, శ్రీలంకని వెనకేసుకొచ్చే ఓ రాష్ట్ర ప్రాంతీయ రాజకీయాలు - అన్నీ ఉన్నాయి.

మానవుడు మళ్ళీ 'మృగం'గా మారడానికి అన్ని హంగులూ క్రమక్రమంగా పుంజుకుంటున్నాడు. చెన్నైలో చదువుకున్న కుర్రాళ్ళ 'గూండాయిజం' రేపటి మృగసంస్కృతికి అద్దం పడుతోంది. ఈ మాట అంటున్నప్పుడే నా తప్పు తెలిసివస్తోంది. సింహం కేవలం మేకనో, లేడినో, దుప్పినో, దున్ననో, కేవలం అది మరో 'జీవరాశి' అయినందుకు చంపదు. తనకి ఆహారం కావాలి కనుక చంపుతుంది. కాని మనిషి! ఎదుటివాడు దళితుడని, అగ్రవర్ణంవాడని, డబ్బున్నవాడని, లేనివాడని, మరో మతంవాడు అయిన కారణానికి చంపుతున్నాడు. మృగానికి 'వేట' అవసరం. కాని మనిషికి 'హత్య' నీచత్వానికీ, కుటిలత్వానికీ నిదర్శనం. అందుకని ఈ సంస్కారాన్ని 'మృగ' సంస్కృతి అనడం మృగాలను అవమానించడమే అవుతుంది.

సృష్టిలో ఈ క్రమశిక్షణని మృగాలన్నీ పాటిస్తాయి. కాని 'ఆలోచన' అనే ఒక్క అదృష్టాన్ని పొందిన ఒకే ఒక్క ప్రాణి - మానవుడు - ఈ క్రమ శిక్షణని ధ్వంసం చేస్తున్నాడు!

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ప్రహసనంలో మరో ఘట్టం

డిసెంబర్ 1 2008

నిన్నటికి నిన్న జనీ వినీ ఎరుగని రీతిలో ముంబైలో రెండు ఐదు నక్షత్రాల హోటళ్ళలో, నారిమన్ హౌస్‌లో, విక్టోరియా టెర్మినస్‌లో - ఇలా పది చోట్ల దౌర్జన్యవాదుల మారణ హోమం జరిగింది.

ఆ మధ్య అక్షర ధామంలో జరిగింది. హైదరాబాదులో, అహమ్మదాబాదులో, బెంగుళూరులో, ఢిల్లీలో, జైపూర్‌లో - మీ ఇష్టం - అన్ని చోట్లా జరిగింది. పార్లమెంటు మీద దాడి జరిగింది. అంతకుముందు ముంబైలో పెద్ద ఎత్తున మారణహోమం సాగింది.

ఇలాంటప్పుడు వెంటవెంటనే జరిగే కర్మకాండ మనకి తెలిసిందే. శవాన్ని పీక్కుతినే రాబందుల్లాగ - పత్రికల, ఛానళ్ళ మనుషులు అక్కడ వాలిపోతారు. "మేం ప్రత్యేకమైన వార్తలు చెప్తున్నామంటే మేము'వి పోటీలు పడి, మీదపడి రక్కుతారు. వాళ్ళ ముఖాలలో విషాదం కనిపించదు. ఇంతకాలానికి 'ఓ శవం' దొరికిన ఆనందం తొంగిచూసలాడుతుంటుంది. ఒకరికంటే ఒకరు ముందుగా - శవాన్ని పీక్కుతిన్న - ప్రత్యేకతని చాటుకోవాలని గుంజాటన పడతారు. జరిగిన 'హింస'ని ఎగదోసి, వీలయితే మరింత 'అలంకరించి', అయినవాళ్ళనీ ఇంటర్వ్యూలు చేసి ఛానళ్ళ, పత్రికల ఆకళ్ళను తీరుస్తారు.

ఇది మొదటి భాగం. ఇక రాజకీయ నాయకుల దాడి ప్రారంభమవుతుంది. ప్రతిపక్షాలయితే 'ఇంత జరిగాక ప్రభుత్వం ఏం పీకింది?' అంటుంది. ప్రభుత్వమయితే ఈ అనర్థాన్ని ప్రతిపక్షాలు ఎన్నికలకోసం వాడుకున్నాయంటుంది. ఆఖరికి ఇద్దరూ చేసే పని ఒకే: అత్యున్నత రాజకీయ నాయకులు,పాలనాధికారులూ ఏడుపు ముఖం పెట్టి (వాళ్ళకి ఏడవడం కూడా సరిగా రాదు - ఖర్మ!) టీవీల్లో ప్రసంగిస్తారు. పాఠం ఇది:

"ఈ హింసని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ దౌర్జన్యకారుల చర్యతో పొరుగు దేశాల ప్రమేయం ఎంత ఉందో అర్థమవుతోంది. ఇంక దీన్ని సహించం. ఈ దేశం ఎటువంటి సవాలునయినా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉంది. ప్రజలు భీరువులు కారు. నేరస్థుల్ని శిక్షించడానికి అవసరమయితే బలమయిన చట్టాల్ని చేస్తాం. దుండగులందరినీ అరెస్టు చేస్తాం. ఎటువంటి అనర్థం జరిగినా మన ప్రజలు బెదిరిపోరని, ఐకమత్యంతో నిలుస్తారనీ మరొక్కసారి నిరూపించినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. మరొక్కసారి అప్రమత్తంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఈ చర్యలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు, సైనిక అమరవీరులకు నివాళులర్పిస్తున్నాం. జైహింద్!"

ఇందులో ఓ అక్షరం తేడా ఉంటే నన్ను చెప్పుచ్చుకు కొట్టవచ్చు. రక్తంతో తడిసిన శరీరాలు, ఏడ్చే బంధువులు, శిథిలమయిన కార్లు, ఇళ్ళూ, అంబులెన్సులూ, బొజ్జలు పెరిగిన నాయకులు, సైనికుల ముందు 'రాబందుల' వీరంగం - ఇందంతా కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అలవాటయిన ప్రహసనం.

ఇందుకు కారణాలు నాకు తెలుసు. ఈ దేశంలో ఎవరి మీద ఎవరికీ నమ్మకం లేదు. 'హింసాకాండ' జరగగానే - రాజకీయ పార్టీలు - ఎదుటి పక్షం దానినెలా వాడుకుంటుందనే 'ఆతృత'తోనే ఉంటారు. మాలేగాంలో శాఫ్రన్ హింస (ఇదో కొత్త పేరు! -


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

కాషాయ హింస) జరిగిందని తెలిసి ఎన్ని ఛానల్స్ ఎంత ఆనందంగా ఆయా పార్టీల్ని, ఆయా నాయకుల్ని, ఆయా జెండాల్ని, ఆయా కార్యాలయాల్ని ఎత్తి చూపాయో! ఇప్పటికీ ఇంకా ఛానల్స్ ఈ 'కాషాయ దౌర్జన్యం' మీద వీరంగం వేస్తూ రెచ్చిపోతున్నాయి.

ఆ మధ్య 'ఇస్లాం హింస' సాగింది. (ఆ మధ్య అనడం అన్యాయం. ఎప్పుడూ సాగుతూనే ఉంది) అయితే ఇక్కడ చిన్న తేడా ఉంది. ఇస్లాం హింసకి ముల్లాలనీ, మత గురువుల్నీ, ఇమామ్‌లనీ ఎందుకు నిలదీయలేదు? ఇంత విరివిగా ఎందుకు చంకలు గుద్దుకోలేదు? కారణం వారికీ తెలుసు. 'ఇస్లాం మైనారిటీ'కి మరో పేరు వోట్లు. కాషాయ మెజారిటీకి మరో పేరు భారతీయ జనతా పార్టీ. ఛానల్స్ అన్నీ మైనారిటీల్ని దువ్వే పార్టీల సొత్తు. ఎవరి తరఫున చంకలు గుద్దుకుంటే ఎవరికి లాభమో, ఏ విశ్వాసాన్ని అమ్మితే ఎన్ని వోట్లు కలిసివస్తాయో వారికి తెలుసు.

ఏతా వాతా, జరిగే హింస ఏ పార్టీకి, ఏ నాయకత్వానికి, ఏ ముఖ్యమంత్రికి, ఏ మెజారిటీకి లాభం అన్న విషయాన్ని బట్టే ఈ దేశంలో ఆ వార్తకి చెల్లుబడి. దురదృష్టవశాత్తూ - హిందూ మతం ఈ 'హిందూ దేశం'లో అంతా గర్హించే, వెక్కిరించే, ఎకసెక్కెంగా భావించే, విరివిగా ఏ తాడూ బొంగరం లేని పనికిమాలిన వాడయినా నిందించే విషయం. ఇంతకు పందరెట్లు ఎక్కువ హింస - (దీనికి ఉదాహరణ -నిన్నటి ముంబై భాగోతం ఒక్కటి చాలు) - ఈ దేశంలో జరిగినా - అది అఫ్జల్ గురు అయినా, అల్తాఫ్ లతీఫ్ అయినా, మసూద్ అజర్ అయినా - విచారణలు జరుగుతాయి, శిక్షలు పడతాయి, అమలు జరగవు. నాయకులు కిమ్మనరు. ఆ విషయం వారికీ తెలుసు.

9/11 తర్వాత ఒక్కసారి - ఒక్కసారయినా అమెరికాలో ఇలాంటి మారణహోమం జరగలేదు. లండన్ 'అండర్ గ్రౌండు' హింస తర్వాత మళ్ళీ ఒక్కరు - ఒక్కరు తలయెత్తలేదు. మరి మనదేశం ఇలా తగలడిందేం?

ఈ దేశంలో 'హింస' మీద ఎవరికీ ఏకాభిప్రాయం లేదు - దాన్ని వాడుకునే పార్టీలకు తప్ప. ఈ దేశంలో జరిగిన ఏ 'హింస'నీ - ఏ ఒక్క సందర్భంలోనూ అన్ని పార్టీలూ ఏకాభిప్రాయంతో ఖండించలేదు. ప్రజలు 'ఏకాభిప్రాయాన్ని' ప్రకటించలేదు. కాగా మనకి 'అమూల్యమయిన' మానవ హక్కుల సంఘాలు, మహిళోద్యమాల సంఘాలు, సిమీలు, ఆర్.ఎస్.ఎస్‌లూ - ఇలా ఎన్నో ఉన్నాయి. ఏకగ్రీవంగా హింసని గర్హించే 'చిత్తశుద్ధి' జాతికీ, పార్టీలకీ, నాయకత్వానికీ లేదు. కనుక - మనకి ముంబై పేలుళ్ళు, తర్వాత లక్నో పేలుళ్ళు, తర్వాత బెంగుళూరు పేలుళ్ళు - ఇలా సాగుతూనే ఉంటాయి. అదే మన దరిద్రం.

* * *

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్

శ్రీ కౌముది

వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




# ప్రజా వ్యతిరేకత - ఓ సునామీ!

డిసెంబర్ 8 2008

ముంబైలో ఇటీవల జరిగిన మారణహోమం వల్ల ఈ దేశంలో - ఆసేతు హిమాచల పర్యంతం - కనీవినీ ఎరుగనంతగా - ఒక్క విషయంలో - మొదటిసారిగా - ఏకాభిప్రాయం కుదిరింది. ఈ దేశ రాజకీయ నాయకత్వం పట్ల అసహ్యత, ఆగ్రహం. 61 సంవత్సరాల తర్వాత ఇది ఈ దేశానికి శుభసూచకంగా నేను భావిస్తున్నాను.

మహారాష్ట్రలో మహారాష్ట్రీయులకే ప్రాధాన్యం ఇవ్వాలని - ఓ క్షుద్రనాయకుడు - కేవలం గేలరీలకు, ఓట్లనూ దృష్టిలో పెట్టుకుని దౌర్జన్యానికి దిగాడు. గూండాయిజాన్ని ప్రేరేపించాడు. నిన్నటి మారణహోమంలో వందలమందిని కాపాడింది కేరళ, ఉత్తర హిందూ దేశం నుంచీ, మరెన్నో ప్రాంతాల నుంచి వచ్చినవారు. "ఎక్కడ? ఈ థాకరే! ఏమయింది ఆయన నాగుడు?" అని చాలామంది ఉరిమారు.

ఈ మారణహోమంలో మరణించిన కేరళ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తండ్రిని పరామర్శించడానికి బెంగుళూరులో అతని ఇంటికి కేరళ ముఖ్యమంత్రి వెళితే - ఆయన్ని గుమ్మంలో అడుగుపెట్టడానికి ఆ తండ్రి నిరాకరించాడు. పరామర్శించడానికి వచ్చిన పెద్దమనిషి - ఘనత వహించిన ముఖ్యమంత్రి అచ్యుతానందన్: "సందీప్ వల్ల కాకపోతే కుక్క కూడా ఆ గడప తొక్కదు" అని వ్యాఖ్యానించారు. ఇదీ రాజకీయ నాయకుల అసలు స్వరూపం. పైపెచ్చు 'ఒక యోధుడి తండ్రికి ఆ మాత్రం విచక్షణ, సంయమనం ఉండొద్దా?' అని రెట్టించారు. ఓ మృతవీరుడి పట్ల రాజకీయ నాయకుడికే లేని సంయమనం, 32 సంవత్సరాల కొడుకుని పోగొట్టుకున్న తండ్రికి ఎలా ఉంటుంది? అని ఎవరూ అడగలేదు.

అటు తర్వాత ముంబై గేట్ వే ఆఫ్ ఇండియా దగ్గర జరిగిన పౌరుల ఆగ్రహావేశపూరితమైన ప్రదర్శనలో ఒక బానర్ ఇది: "మా ఇళ్ళకి రాజకీయ నాయకుడి కన్నా ఓ కుక్కని ఆనందంగా ఆహ్వానిస్తాం". ఇంతకన్నా ప్రజల ఏహ్యతకి ఉదాహరణ అక్కరలేదు. కానీ ఇంకా ఉన్నాయి.

మరణించిన మరో వీరుడు హేమంత్ కర్కరేకి గుజరాత్ ముఖ్యమంత్రి ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తే ఆయన భార్య తిరస్కరించింది.

లిప్‌స్టిక్కులు రాసుకుని, ముఖాలకి పౌడర్లు మెత్తుకుని పదిమంది వీధిన పడి ఊరేగితే ఈ దేశంలో రాజకీయ నాయకుల పట్ల విముఖత ఉన్నట్టా? అని బీజేపీ పార్టీ జాతీయ కార్యదర్శి నక్వీ మండిపడ్డారు. దీనికి సమాధానం పై ప్రదర్శనలోనే ఓ బానరు. గాడిద బొమ్మ పక్కన నక్వీ బొమ్మని వేసి ఈ నాలుగు వాక్యాలూ రాశారు!

**Donkey donkey old and gray**
**Open your mouth gently blow your horn**
**Lift your ears and blow your horn**
**To wake the world this sleepy morn**

ఇది కేవలం వారి ఏహ్యతకి నిదర్శనం. వారి ఆగ్రహానికి నిదర్శనం మరో బానరు: "గాంధీగారి మాట 1947ని ఇచ్చింది. కాని




ఇప్పుడే ఏకే 47 ని గుంజుకునే సమయం వచ్చింది." మరోబానర్ మీద వాక్యాలు - "India Needs Leaders, NOT dealers". మరొకటి మహారాష్ట్ర ముఖ్యమంత్రిని ఉద్దేశించి "Deshmukh..Donot play a joker, you are a naukar".

ఎంత దౌర్జన్యం జరిగినా నిశ్శబ్దంగా, మౌనంగా ముంబై ప్రజలు శాంతియుత జీవనానికి అలవాటు పడతారని ఆత్మవంచన చేసుకునే నాయకులకి ఇది చెంపపెట్టు. వారు నోరు మూసుకునేది 'శాంతి'కి నిదర్శనం కాదు, నిస్సహాయతకు గుర్తు.

మొదటిసారిగా - అవును, ఈ దేశంలో మొదటి సారిగా - ఇద్దరు పౌరులు ప్రభుత్వం మీద కేసు (పి ఐ ఎల్) పెట్టారు. ప్రాణాలకీ, దౌర్జన్యకారుల బారిన పడకుండా బతకడానికి ప్రభుత్వం నుంచీ తమకు హామీ కావాలంటూ. మహారాష్ట్ర హైకోర్టు వారి పిటీషన్ను అంగీకరించి సంజాయిషీ చెప్పమని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

ఇద్దరు కేరళ సీపీయం నాయకులు కొచ్చిలో విమానం ఎక్కారు. ఆ ప్రైవేటు విమానంలో ఏవో సౌకర్యాలు లేని కారణంగా అందరూ విమానం దిగాల్సి వచ్చింది. కాని నాయకులు దిగలేదు. విమాన యాజమాన్యానికి బుద్ధి చెప్పాలని విమానంలోనే భైఠాయించారు. తత్కారణంగా ప్రయాణీకుడిని ఛానల్ ప్రతినిధి ఈ నాయకుల చర్య మీద అతని అభిప్రాయం అడిగాడు. అతని స్పందనని తెలుగులో అనువదించి ద్రోహాన్ని చెయ్యలేను. వస్తుతూ: వీరు "Elected Political Terrorists"

ఈ దేశంలో 442 మంది నాయకులకి 10 వేల మంది కమెండోలు రక్షని కల్పిస్తున్నారు. దాని ఖరీదు 250 కోట్లు. ఒక్క ఢిల్లీలోనే 14,200 మంది రాజకీయ నాయకులకు రక్షణని కల్పిస్తున్నారు. కావి ఈ దేశంలో బ్యూరోక్రసీకి రక్షణ అక్కరలేదు. కావలసిన ప్రజలకి రక్షణ లేదు. గత రెండు సంవత్సరాలలో 9 చోట్ల జరిగిన టెర్రరిస్టు మారణహోమాలల్లో 773 మంది మరణించారు. ముంబైలో ఒక్క తాజ్ హోటల్లోనే కొన్ని వందలమందికి చావుకి కారణమైన దుండగుల చేతుల్లో అతి ఆధునికమైన తుపాకులున్నాయి. మనవాళ్ళ చేతుల్లో ఇక్ష్వాకుల కాలం నాటి 303 తుపాకులున్నాయి.

కాని నాయకులకి రక్షణనిచ్చే వారి చేతుల్లో మళ్ళీ ఆధునిక ఆయుధాలున్నాయి. ఈ దేశంలో ఎనిమిది సంవత్సరాలుగా పదవిలో లేని - కల్‌రాజ్ మిశ్రా, షా నవాజ్‌ఖాన్, మురళీ మనోహర్ జోషీ వంటివారికి కమెండోల రక్షణ ఉంది. నిరపాయంగా హోటల్లో కాఫీ తాగే మామూలు పౌరులకి రక్షణ లేదు.

మొదటిసారిగా రాజకీయ నైచ్యం మీద ప్రజలు విసుగుతో, ఆగ్రహంతో తిరగబడిన క్షణాలివి. ప్రజాస్వామ్యంతో రాజకీయ నాయకత్వం అవసరం. కాని అవినీతితో, అలసత్వంతో, అహంకారమో కుళ్ళి మురుగుతున్న ఈ నాయకత్వం కాదు. జాతి నిర్వీర్యమై శిథిలావస్థకి వచ్చినప్పుడు - తనని తాను మళ్ళీ సృష్టించుకుంటానని శ్రీకృష్ణుడు గీతలో అన్నాడు. ఈ నాయకత్వం శిథిలాల మీద అటువంటి సృష్టి ఏదో జరుగుతుందని, జరగాలని ఆశిద్దాం...

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# అమ్మ పెట్టే ఆ 'రెండు'

**డిసెంబర్ 15, 2008**

**ఈ అనుభవం** మీకూ ఉండే ఉంటుంది. మరీ చిన్నతనంలో - మీకు మీ అమ్మ మీద కోపం వస్తుంది. మీరు నాన్నకి ఫిర్యాదు చేస్తారు. నాన్న కోపంతో కస్సుబుస్సులాడుతూ వచ్చి అమ్మ మీద రెండు దెబ్బలేసినట్టు నటిస్తారు. అమ్మ కళ్ళ నీళ్ళు పెట్టుకున్నట్టు నటిస్తుంది. చాలు. అప్పటితో మీ కోపం తీరిపోయింది. మీ మనస్సు తేలికపడింది. దెబ్బలూ, కన్నీళ్ళూ - మీరు పెద్దయినాక మీ పిల్లల విషయంలో నటించే ఉంటారు. ఇది వారసత్వంగా వచ్చే నాటకం.

సరిగ్గా ఇదే నాటకాన్ని - మన పక్క దేశం - పాకిస్తాన్ - 61 సంవత్సరాలుగా నటిస్తోంది. మనం ఆ నాటకాన్ని నమ్మాలని ఆరాటం పడుతోంది.

ముంబైలో తుపాకులు పేలాయి. ఎందరో పోయారు. ప్రపంచ దేశాలు ముఖ్యంగా - అమెరికా పాకిస్తాన్‌ని హెచ్చరించింది. అమెరికా అవసరం, అమెరికా అంటే భయం పాకిస్తాన్‌కి ఎక్కువగా ఉంది. ఎందుకని? 9/11 పేలుళ్ళలో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో 3 వేలమంది చచ్చిపోతే, అమెరికా రెండు దేశాల్ని ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ సర్వనాశనం చేసి దాదాపు 10 లక్షల మంది చావుకి కారణమయింది. కారణం - ఇరాక్ అణ్వాస్త్రాలు కూడ తీసిందని సద్దాం హుస్సేన్ మీద కత్తి దూసింది. ఒసామా బిన్ లాడెన్‌ని పట్టుకోవాలని ఆఫ్ఘనిస్తాన్‌మీద తుపాకులు పేల్చింది. చివరికి రెండూ జరగలేదు. ఇందుకు అమెరికా ఖర్చు అమెరికా ఖర్చు 3 ట్రిలియన్లు. అంటే భారతదేశం సస్యశ్యామలంగా నిలవడానికి 3 సంవత్సరాలకు సరిపోయే ధనం. అందుకే పాక్ గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఈ మధ్యనే కన్నువిప్పిన - శైశవంలో ఉన్న పాక్ ప్రజాస్వామిక ప్రభుత్వానికీ, సైనిక యాజమాన్యానికీ ఇంకా పొత్తు కుదరలేదు. ఇంతలో ఉపద్రవం.

అయితే పాకిస్తాన్ చర్యలలో కొన్ని చమత్కారాలున్నాయి. ముంబైలో పట్టుబడిన 'కసావ్' అసలు పాకిస్తానీ కాడే కాదన్నారు పాకిస్తాన్ అధ్యక్షులు జర్దారీగారు. ముంబై పేలుళ్ళకి తమకి అసలు సంబంధమే లేదన్నారు. అసలు ఇండియాలోనే ఇండియా వర్గాలే ఈ దుశ్చర్యలు జరిపారని కొందరన్నారు. సయీద్ షా అనే ఓ పాత్రికేయుడు స్వయంగా ఫరీద్ కోటకి వెళ్ళి కసావ్ ఉన్న ఇంటిని చూశారు. టీవీలో చూపారు. ముంబై పేలుళ్ళు జరిగిన రెండు రోజులకే కసావ్ తల్లిదండ్రుల్ని ఎవరో వారి ఇంటి నుంచి తీసుకు వెళ్ళిపోయారు. ఎవరు? ఎక్కడికి? ఎందుకు? దుండగులు వాడిన శాటిలైట్ ఫోన్లు, పడవలు, తర్ఫీదునిచ్చిన కార్యాలయాల ఆనవాళ్ళు, తర్ఫీదు చేసిన నాయకుల పేర్లు, చచ్చిపోయిన తొమ్మిది మంది ఫోటోలు- ఇన్ని చూపారు. "అయినా మాకు 'ఆధారాలు' చూపితే 'మా దేశంలో' చర్య తీసుకుంటాం" అన్నారు పాక్ పెద్దలు.

మరి పాకిస్తాన్‌కీ, ఈ పేలుళ్ళకీ సంబంధం లేనప్పుడు - పాకిస్తాన్‌లో ఇన్ని అరెస్టులెందుకని? ఇన్ని నిర్బంధాలెందుకని? ఈ చర్యలెందుకని? పాకిస్తాన్‌లో ఏ పోలీసు స్టేషనులోనూ వీరి మీద కేసులు లేవు. మరి ఎందుకీ చర్యలు? సమాధానం - ఐక్యరాజ్యసమితి అడిగింది కనుక. పాక్ రాజకీయ నాయకుల అభిప్రాయాలు, కప్పదాట్లు.. 61 సంవత్సరాల అనుభవం. అలనాడు దావూద్ ఇబ్రహీం - చిరునవ్వుతో, తన గర్ల్ ఫ్రెండ్‌తో ప్రతి క్రికెట్ మాచ్‌కీ టీవీల్లో మనకి దర్శనమిచ్చేవాడు. టైగర్ మెమన్ అక్కడే వ్యాపారం చేసుకుంటూ గడుపుతుండవచ్చు. కాని పాకిస్తాన్‌కి వారు తమ దేశంలో ఉన్నట్టు బయటివాళ్ళు కావాలి. దావూద్ ఇబ్రహీం నేరస్తుడని ఐక్యరాజ్యసమితి జాబితాలో ఉంది కదా? అది చాలదు. ఎందుకని?


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్

శ్రీ కౌముది

వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

చిన్నప్పుడు మా అమ్మ ఓ కథ చెప్పేది. తన పిల్లకి కంచం పెట్టి అన్నీ వడ్డించేదట తల్లి. కాని ఇంకా ఏదో కావాలని మారాం చేసేదట పిల్ల. ఏం పెట్టినా అదే గొడవ. అదే రగడ! విసిగి విసిగి తల్లి రెండు తగిలించేదట. అప్పుడు మారాం నిలిచిపోయేది. కారణం – అమ్మ పెట్టే ఆ రెండే ముఖ్యం కనుక.

ఇండియా హెచ్చరికకంటే అమెరికా తుపాకులు పాకిస్తాన్ని కార్యాచరణకి పురికొల్పడం గమనార్హం. అయితే పాకిస్తాన్‌లో ఏం చేస్తున్నారో, ఎవరిమీద చర్య తీసుకుంటున్నారో, అది ఎలాంటి చర్యో, అసలది చర్యో కాదో ఎవరికి తెలుసు? తలుపులకి సీలు బిగించిన దృశ్యం కనిపించింది మనకి. అది జమాత్ ఉద్దావా కార్యాలయమని మనకి చెప్తున్నారు. కాని అది జర్దారీగారి బాత్‌రూం కాదని మనకేం తెలుసు? ఇన్నాటి దాకా హాయిగా తిరుగుతున్న మసూద్ అజర్ – తీరా అరెస్టు చేసే సమయం వచ్చేసరికి అజ్ఞాతంలోకి పోయాడంటున్నారు. ఇండియాలో తాజ్‌మహల్ హోటల్‌నే క్షుణ్ణంగా నడపగలిగిన ప్రభుత్వం అజర్ తప్పించుకోవడానికి ముందుగా సమాచారం అందించలేదని మనకేం తెలుసు?

తీరా ఒకరిద్దర్ని జైలో పెట్టామంటున్నారు. ఆ జైళ్ళు చార్లెస్ శోభారాజ్‌గారి జైలుగదుల్లాగ చక్కటి పడక గదుల్లో, కలర్ టీవీలతో, సమస్త సౌకర్యాలతో లేవని మనకేం తెలుసు? 30 ఏళ్ళ కిందటి నేరానికి జైల్లో ఉంటూ మొన్ననే శోభారాజ్‌గారు 'పాణిగ్రహణం' చేశారు. అలాంటి సౌకర్యాలు పాకిస్తాన్ జైళ్ళలో జమాత్ ఉద్దా వా పెద్దలకు ప్రభుత్వం కల్పించలేదని మనకేం తెలుసు?

ఎమ్జీఆర్ మీద రివాల్వర్ పేల్చిన తమిళ నటుడు ఎమ్. ఆర్. రాధా – ఎనిమిదేళ్ళపాటు తమిళనాడు జైల్లో – తమిళ పోలీసు అభిమానుల మధ్య రాజభోగాలనుభవించాడని ఆ రోజుల్లో చెప్పుకునేవారు. పెట్టేవాడు మనవాడైతే జైల్లో ఉండడానికి ఏం అభ్యంతరం? ప్రభుత్వం ప్రోత్సాహంతో జరిగే మారణ హోమంలో ఇలాంటి అవసరాలకి జైళ్ళలో కొన్ని గదులయినా 'మారియట్' స్థాయిలో ఏర్పాటు చేసి ఉంటారని మనం భావించవచ్చు.

నేనొకసారి చెన్నై బర్మా బజార్‌లో ఓ ముస్లిం దొంగ వ్యాపారి దగ్గర కలర్ టీవీ కొన్నాను. నాకమ్మినట్టు ఆ వ్యాపారే కస్టమ్స్ వారికి చెప్పి బహుమతి పొందాడు. నా టీవీని కస్టమ్స్ వారు తీసుకుపోయారు. నేను కస్టమ్స్ కలెక్టర్ బి.ఆర్.రెడ్డిగారిని కలిశాను. వారి ఆఫీసు బర్మా బజారు ఎదురుగానే. "మీ ఎదుటనే నేరస్థులు ఉన్నారు కదా – ఎందుకు చర్య తీసుకోరు?" అని అడిగాను. రెడ్డిగారు నవ్వి "మీతో నలుగురు కానిస్టేబుళ్ళని పంపిస్తాను. నేరస్థుడిని చూపించి – అతను నేరస్థుడని ఋజువు చెయ్యండి అరెస్టు చేస్తాను" అన్నారు.

నిజమే. కసాబ్ పేరు కసాబ్ అయినా కాసబ్ అయినా కసాబా అయినా కసబు అయినా కాసాబ్ అయినా తేడా లేదు. అయ్యా, ఈ కర్మకాండ 61 సంవత్సరాలుగా సాగుతోంది. మనం ఏమీ చెయ్యలేమని పాకిస్తాన్‌కి తెలుసు. పాకిస్తాన్ ఏమీ చెయ్యదని మనకి తెలుసు. మరి ఎలా? మార్గం ఉంది. పాకిస్తాన్‌కి "అమ్మ పెట్టే ఆ రెండు" కావాలి. పాకిస్తాన్‌కి మరో ఆఫ్ఘనిస్తానో, ఇరాక్కో అవుతుందనే భయం ఉంది. ఎప్పుడూ 'నీతి' కన్నా 'భయా'నికి బలమెక్కువ. ప్రస్తుతం పాకిస్తాన్ ఆ భయంతో ఉంది. ఇప్పుడిప్పుడే తలుపులకి సీళ్ళు పడుతున్నాయి. ఇది కేవలం ప్రారంభం.

***ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి***

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

గొల్లపూడి కాలమ్
గొల్లపూడి మారుతీరావు

# షూ - బుష్షూ

**డిసెంబర్ 22, 2008**

**1959 లో** - ఆంధ్రా విశ్వవిద్యాలయంలో చదువుకునే రోజుల్లో ఢిల్లీలో జరిగిన యువజనోత్సవాలకు వెళ్ళాను. విశ్వవిద్యాలయాలన్నీ రాష్ట్రపతి భవనానికి వెళ్ళి రాష్ట్రపతిని దర్శించడం ఒక కార్యక్రమం. ఆ రోజు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌తో వి.కె.కృష్ణమేనన్, అప్పటి విద్యా శాఖా మంత్రి శ్రీమాలి ఉన్న గుర్తు. సోఫాలో కూర్చున్న ఆ ముగ్గురి చుట్టూ ఆయా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు నిలిస్తే ఫోటోలు తీస్తున్నారు. నేను రాష్ట్రపతి వెనుక ఉన్నాను. నాకు కాస్త ఎడంగా కేశవరావు అనే విద్యార్థి (విజయవాడ నుంచి వచ్చాడనుకుంటాను) నిలబడ్డాడు. ఎందుకు తోచిందో - కెమెరాలు క్లిక్ అవుతుండగానే - కేశవరావు రెండు వేళ్ళతో రాష్ట్రపతి తలమీద కాంగ్రెసు టోపీని సవరించబోయాడు. అంతే నాకు తెలుసు. తర్వాత క్షణంలో కేశవరావు మాయమయాడు. రక్షణ ఉద్యోగులు అతన్ని ఎక్కడికి ఎత్తుకుపోయారో తెలీదు. కొన్ని గంటల్లో అతని జాతకమంతా తయారు చేసేశారు. ఎక్కడివాడు? ఏం చదువుతున్నాడు? అతని రాజకీయ సంబంధాలు ఎలాంటివి? మీ ఇష్టం. కేశవరావు ఏడుపు ముఖంతో వారి మధ్య కూర్చున్నాడు. మా ప్రతినిధి వర్గం ఇన్‌చార్జి డాక్టర్ బి.యస్.మూర్తిగారు వెళ్ళి రక్షణ శాఖవారికి హామీలు ఇచ్చి ఏ రాత్రికో అతన్ని తీసుకువచ్చారు. చాలా సంవత్సరాల తర్వాత కేశవరావు ఉయ్యూరు షుగర్స్‌లో వెల్‌ఫేర్ ఆఫీసరుగా కుటుంబంతో మా ఇంటికి వచ్చిన గుర్తు.

రాష్ట్రపతిని కాపాడగల అప్పటి రక్షణ ఇవాళ సంచలనమయింది ఊహకందని రోజుల్లో (మంత్రితో) కాపాడలేని స్థితికి వచ్చింది. ఇంతకన్నా విస్మయకరమయిన కథ మొన్న ఇరాక్‌లో అమెరికా అధ్యక్షులు బుష్‌గారికి జరిగిన మర్యాద. దీనిలో రెండు విశేషాలున్నాయి. ఇరాక్‌ని సర్వనాశనం చేసిన బుష్‌గారి నిర్వాకం మీద అరబ్ దేశాల ఏహ్యభావాన్ని - రెండు బూట్లతో సంధించిన సాహసి పాత్రికేయుడు ముంతజార్ అల్ జైదీ - మొన్నటి బాగ్దాద్ పత్రికా సమావేశంలో. కాని రెండు సార్లు ప్రయత్నించినా సరిగ్గా తగిలేట్టు విసరలేకపోయాడు. బుష్ గారు మాత్రం రెండు సార్లూ తప్పించుకోగలిగారు. ఇందులో పాత్రికేయుడి అసమర్థతా, బూట్లని తప్పించుకోవడంలో బుష్ గారి అనుభవమూ తెలుస్తున్నాయి.

సంవత్సరాలుగా కరుడుగట్టిన ఇరాక్, అరబ్ దేశాల ఆగ్రహానికీ, ఆవేశానికీ ఈ చర్య గుర్తు. రేపు ఈ మర్యాద జరిగిన ప్రాంతంలో ప్రజలు ఓ బంగారు బూటుని స్తంభం మీద ప్రతిష్ఠ చేసినా ఆశ్చర్యం లేదు. ఎటువంటి అభిప్రాయ భేదాలున్నా - కారణం ఏదయినా - ఒకదేశాన్నీ, ఒక జాతినీ సర్వనాశనం చేసే హక్కు, ఎవరికీ లేదు అన్న మాటలు మనిషి అభిశంసనకి ఈ 'మర్యాద' ప్రతీక.

జైదీని అరెస్టు చేశారు. చావగొట్టారు. ఒక దేశపు నాయకుడిని అవమానించినందుకు అతనికి 14 సంవత్సరాల కారాగార శిక్ష పడవచ్చునట. అయితే అతన్ని విడుదల చెయ్యాలని కొన్ని వేలమంది ప్రదర్శనలు చేశారు. బహరేన్ నుంచి ఒకాయన జైదీకి అధునాతనమైన మెర్సిడిస్ కారుని బహూకరించాడు. ఇంకా ప్రశంసలూ, బహుమతులూ వర్షంలా కురుస్తున్నాయి. జైదీ ప్రజాభిప్రాయానికి అద్దం పట్టాడు. అరబ్ దేశాలకు 'హీరో' అయిపోయాడు.

అమెరికా ఛానల్స్‌లో పుంఖాను పుంఖంగా బుష్ దొరగారి మీద రకరకాల వస్తువులు విసిరే దృశ్యాలు వెల్లివిరిశాయి. ఎవరి సరదా వారిది. అంతా కేరింతలు కొడుతూ ఆనందిస్తున్నారు. ఒక పత్రిక రాసింది: సారా పాలిన్ ఒకవేళ అమెరికా ఉపాధ్యక్షురాలయివుంటే - ఆమె జీవితానికి సరిపడా చెప్పుల వర్షం కురిసేదని!

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన పిపీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

చావు తప్పి కన్ను లొట్టబోయిన బుష్‌గారు - బూట్లను తప్పించుకున్నాక - నవ్వి - ఈ చర్య ఇరాక్ స్వేచ్ఛాయుతమైన, విశృంఖలమయిన ఆలోచనకి నిదర్శనమన్నారు. మొహం మీద కోడిగుడ్లు పగిలిన నాయకుడు - "ఆమ్లెట్ రుచి ఇన్నాళ్ళకు తెలిసింది!" అని ముఖాన్ని నాకిన సందర్భమిది. ఈ మధ్య ఆంధ్రాలో ఓ నాయకుని మీద కొందరు కోడిగుడ్లు విసిరారట. తర్వాత ఆ పార్టీ కోడిగుడ్లను పంచిందని చదివాం. ఇదీ బుష్ గారి `నవ్వు'లాంటిదే.

చరిత్రలో ఎవరికీ, ముఖ్యంగా ఏ అమెరికా అధ్యక్షునికీ జరగని ఈ అవమానం - రెండు నీతుల్ని చెపుతోంది. ఇరాక్ దేశానికి సద్దాం హుస్సేన్ చేసిన అపకారం కన్నా బుష్‌గారు చేసిన అత్యాచారం క్షమించరానిదని. ఎదుటి వ్యక్తి స్వేచ్ఛని - అదెంత గొప్ప సదుద్దేశమయినా - నిర్దేశించే హక్కు ఎవరికీ లేదనీ.

ఇదంతా ఒక ఎత్తు. ఈ `మర్యాద'ని కళ్ళారా చూసిన - ఒకాయన భారత దేశంలో ఒక దినపత్రికకి ఉత్తరం రాశాడు. "అదృష్టవశాత్తూ భారతదేశంలోని పాత్రికేయులు పరిణితి కలవారు. వినమ్రతా పరులు. వారికి బాగా తెలుసు - తాము కూడా ఇరాక్ పాత్రికేయుడిలాగ తమ కోపాన్ని ప్రదర్శించబోతే - మన నాయకుల పరపతి దృష్ట్యా - ప్రతిరోజూ చెప్పులు లేకుండానే ఇళ్ళు చేరవలసివస్తుందని" అన్నాడు. ఇది మన దేశంలో నానాటికీ దిగజారుతున్న నాయకత్వం మీద వ్యక్తి ఆగ్రహానికి పరాకాష్ఠ అయిన `సంపాదకుని లేఖ'.

ప్రముఖ ఆంగ్ల రచయిత జె.యం.బారీ "ది ట్వెల్వ్ పౌండ్ లుక్" అనే అద్భుతమైన నాటిక రాశాడు. ఓ శ్రీమంతుడి భార్య అతనితో జీవితానికి విసిగి - పన్నెండు పౌన్లు సంపాదించుకుని - ఓ టైపు రైటరు కొనుక్కుని - భర్తని వదిలిపోతుంది. మరో పదేళ్ళ తర్వాత ఈ శ్రీమంతుడు `లార్డ్' బిరుదాన్ని పొందాడు. ఇప్పుడు కొత్త భార్య వచ్చింది. తనకి వచ్చిన అభినందనలకి సమాధానాలు రాయడానికి ఓ టైపిస్టు కావాలి. ఆ పనికి మొదటి భార్య వచ్చింది! గర్వంగా తన బిరుదాన్నీ, పెళ్ళాన్నీ ఆమెకు చూపించి "నేనేం నష్టపోయానో చూశావా?" అని కళ్ళెగరేస్తాడు శ్రీమంతుడు. మొదటి భార్య నవ్వి "పిచ్చి నాయనా! ఏ కష్టం కానక్కర్లేదు. ఈ పెళ్ళాం కూడా పన్నెండూ పౌన్లు అప్పుడే కూడబెట్టుకుంటోంది" అని నిష్క్రమిస్తుంది.

బుష్‌గారి మీద బూట్ల కథ మనకి హాస్య ఘట్టం. కాని చెప్పులు నష్టపోయే పరిస్థితి మనవాళ్ళకి ప్రతిరోజూ వస్తుందన్న ఓ వేలమీది మనిషి స్పందన - ఈ దేశపు నాయకత్వానికి హెచ్చరిక.

రామాయణాన్ని కథగా పారాయణ చేస్తే పుణ్యం రాదు. రావణాసురుడి ద్వారా ఓ నీతిని అర్థం చేసుకోగలిగితే మేలు జరుగుతుంది. బుష్ కథ మనకి కనువిప్పు, ఓ హెచ్చరిక. ఏతావాతా, ఆ `మర్యాద' మన దేశంలో జరిగితే తప్పించుకునే చాకచక్యాన్ని బుష్‌గారి దగ్గర మన నాయకులు ఇప్పటినుంచే తర్ఫీదు పొందాలని నా మనవి.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




# తుంటిమీద కొడితే...

డిసెంబర్ 29, 2008

దాదాపు 47 ఏళ్ళ కిందటి మాట. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో 'ఊమెన్' అనే ఆర్టిస్ట్ రాజకీయ కార్టూన్లు వేసేవాడు. ఆనాటి స్వతంత్రపార్టీ నాయకులు రాజాజీగారి మీద ఆ కార్టూన్లు మరింత ఘాటుగా ఉండేవి. ఓసారి రాజాజీని ఎవరో పాత్రికేయుడు అడిగాడు: 'ఊమెన్ కార్టూన్ల మీద మీ అభిప్రాయం ఏమిటి'ని. రాజాజీ సమాధానం: 'నేను అజ్ఞమయిన వాళ్ళమీదా అభిప్రాయాలు చెప్పను. చెపితే - చెప్పినందుకే వాళ్ళు పాపులర్ అయిపోతారు.'

మహానుభావులు తిట్టినా పరవాలేదు. నా నవల 'చీకటిలో చీలికలు' మీద విశ్వనాథ సత్యనారాయణగారు విసుర్లు చేయడాన్ని గర్వంగా నేను ఆత్మకథలో రాసుకున్నాను. ఇది ఒక పార్శ్వం.

మహానుభావులు తిడితే సరే. మహానుభావుల్ని కొట్టినా అది పెద్ద వ్యాపారానికి పెట్టుబడి అవుతుంది.

ఆనాడు - క్లింటన్ దొరగారు మోనికా లెవెన్స్కీతో 'తెల్లభవనం'లో శృంగారాన్ని నడిపించారని విన్నాం. అందువల్ల క్లింటన్ దొరగారు ఇబ్బందిలో పడవచ్చుగాక. కాని మోనికా లెవెన్స్కీ ప్రపంచ ప్రఖ్యాతిని సాధించింది. అమెరికా అధ్యక్షుడిని ఆకర్షించడానికి ఆమెలో ఏం ప్రత్యేకతవుంది? ఆవిడలో ఏ ఆకర్షణ క్లింటన్ దొరగారిని ఆకర్షించింది? ప్రపంచం భూతద్దం పెట్టి మోనికాని నఖశిఖ పర్యంతం పరిశీలించేసింది. ఎవరికి నచ్చిన అందాన్ని వారు ఏరుకుని ఆనందించారు. పారిస్‌లో ఓ సంస్థ కొన్ని లక్షలు చదివించి ఆమెచేత రకరకాల బట్టలు తొడిగి, విశ్వ ప్రేక్షకుల్ని ఆనందింపచేసింది.

అసలు కథ. ఇరాక్‌లో మున్తజార్ అల్ జైదీ బుష్‌గారి మీద రెండు బూట్లను విసిరాడు. అది చరిత్ర. ఆ క్షణంలో జైదీ కొన్ని కోట్ల విలువ చేసే వ్యాపారానికి పునాది వేస్తున్నాడని ఎవరూ ఊహించలేదు. నల్లబూట్లు ఒక్కసారి గాలిలోకి ఎగరగానే ప్రపంచం గతుక్కుమంది. చాలామంది బుష్ అవమానానికి ఆనందించారు. కొంతమంది జైదీ సాహసాన్ని దుయ్యబట్టారు. కాని ఓ టర్కీ చర్మకారుడు ఆ దృశ్యాన్ని చూసి ఉప్పొంగిపోయాడు. ఆనందంతో, గర్వంతో పులకించాడు. కారణం ఆ బూట్లను తాను తయారు చేసినవి! అదీ ఆయన గర్వకారణం.

"పదేళ్ళ కిందట ఈ 'ఆక్స్‌ఫర్డ్'ని నేను - అవును - నేనే రూపొందించాను" అని ఛాతీవిరిచాడు ఇస్తాంబుల్‌లో రమెజాన్ బేడన్ అనే చర్మకారుడు. మళ్ళీ ఇక్కడ కొన్ని [illegible] వచ్చాయి. లెబనాన్, చైనా, ఇరాక్‌లకు చెందిన మరికొంతమంది చర్మకారులు - క్షణంలో ప్రపంచ ప్రఖ్యాతిని సాధించిన ఈ బూట్లను తామే తయారు చేశామని గొంతు చించుకుంటున్నారు. కొమ్ము విరుచుకుంటున్నారు. ఇదివరకు ఈ బూట్లని డ్యూకాటీ మోడల్ 271 అనేవారట. ఇప్పుడు దీని పేరు 'బుష్ షూ'గా మారిపోయింది! రాత్రికి రాత్రి ప్రపంచమంతా ఈ రకం బూట్లకోసం విరగబడిపోతున్నారట!

ఒక్క ఇరాక్‌లోనే - ఆ వారంలో 15 వేల జతలు అమ్ముడుపోయాయి. ఓ బ్రిటన్ పంపిణీదారుడు 95 వేల జతల్ని ఆర్డరు చేసి ఈ బూట్ల వ్యాపారాన్ని యూరోప్‌లో ప్రారంభించాడు. అమెరికాలో ఇప్పటికి 18 వేల జతలు అమ్ముడు పోయాయి. ఇదివరకు బేడన్ ఈ జతని 40 డాలర్లకి అమ్మేవాడు. ఇప్పుడు ఈ బూట్ల గ్లామరూ, రేటూ పెరిగిపోయింది.

మధ్య ప్రాచ్య, టర్కీలలో 4 వేల పోస్టర్లు ఈ బూట్ల పరపతిని వివరిస్తూ గోడల్ని అలంకరించాయి. టర్కీ, ఇంగ్లీషు, అరబిక్ భాషల్లో "బుష్‌గారికి బైబై, ప్రజాస్వామ్యానికి జేజే" ఈ పోస్టర్ల సారాంశం.



జైదీ చేతుల్లోంచి ఎగిరిన బూట్లని మనం చూసే అదృష్టం లేదు. అవి ఈ పాటికే రక్షణ శాఖ వారి చేతుల్లో తునాతునకలై – రకరకాల పరీక్షలకి లోనయివుంటాయి. కనుక మనం రమెజాన్ బేదన్ మాటల్ని నమ్మక తప్పదు.

బేదన్‌గారి సేల్స్ మేనేజరు ఓ మాట అన్నాడు. "బుష్‌గారి వల్ల మా దేశానికి ఓ ఉపకారం జరిగింది. ఈ దేశం ఆర్థిక స్థితి – కనీసం ఓ పరుగు విషయంలో మెరుగయింది."

ఏమయినా – ఆర్థిక స్థితి – మందకొండిగా ఉన్న దేశాల్లో – ముఖ్యంగా మన పొరుగు పాకిస్తాన్‌లో – రేపు ఏ తీవ్రవాద తాలిబాన్ నాయకుడయినా వారి అధ్యక్షులు జర్దారీగారి మీద రాయి విసిరి పన్ను రాలగొట్టినా – రెండు అపూర్వమయిన పరిశ్రమలకి అతను చేయూతనివ్వనున్నాడని మనం మరచిపోకూడదు. టీవీల్లో కనిపించే ఆ రాయి – లాహోర్ రాయా? ఇటుక బట్టీ రాయా? లేదా రాజస్థాన్ ముల్తానా రాయా? లేదా ఆంధ్రా కడప రాయా? అన్న సమాధానాన్ని బట్టి 'రాతి' పరిశ్రమకి మేలు జరుగుతుంది. అలాగే రాలిన బంగారు పన్నుని బట్టి – ఆ పన్నుకి బంగారు తాపడం చేసింది చింగ్ చౌ చెన్ అనే చైనా దంత వైద్యుడా? లేదా కరాచీ కర్బూరీవాలా అనే సింధీ వైద్యుడా? లేదా త్రివిక్రమ్ కృపాలీ అనే నేపాలీ వైద్యుడా? అన్న నిజాన్ని బట్టి ఓ గొప్ప 'దంత' వైద్య వ్యాపారానికి పెట్టుబడి అవుతుంది. రాలిన పన్నుని 'జర్దారీ పన్ను'గా వర్ణించి కట్టే నైపుణ్యాన్ని ఆయా నిపుణులు చాటుకునే అవకాశం ఉంది. ఇందువల్ల తాలిబన్ల కోపం తీరుతుంది. పాకిస్తాన్ ఆర్థిక మాంద్యం తగ్గుతుంది.

కనుక తుంటి మీద కొడితే పళ్ళు రాలుతాయని నవ్విన నాపచేనే పండుతుందని తమరు గ్రహించాలి. అప్పుడు తుంటి మీద కొడితే నిజంగానే పళ్ళు రాలుతాయి. కావాలంటే మోనికా లెవిన్స్కీని అడగండి. రమెజాన్ బేదన్‌ని అడగండి.

*ఈ కాలమ్ పై మీ అభిప్రాయాలను గొల్లపూడి మారుతి రావు గారికి స్వయంగా తెలియచేయండి*

gmrsivani@gmail.com

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!